కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ గురువారం 26 జూన్ 2025
సంపుటి: 15, సంచిక: 81, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర విజయవంతం



**నింగిలోకి దూసుకెళ్లిన ఫాల్కన్ 9 రాకెట్**

**న్యూఢిల్లీ జూన్ 25 (నిఘా న్యూస్):**

41 ఏళ్ల తర్వాత భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసియాత్రకు బయల్దేరారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా మొత్తం నలుగురు వ్యోమగాములు ..మిగతా 2లో

## నాడు ఫ్యాక్షన్ హత్యలు.. నేడు ప్రేమ హత్యలు



**హైదరాబాద్‌లో లివింగ్ రిలేషన్‌షిప్‌లపై వీహెచ్ వ్యాఖ్యలు** 2




## సెప్టెంబర్ 30 లోపు స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

**తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు తీర్పు**

**తీర్పు వెల్లడించిన జస్టిస్ మాధవి బెంచ్**

**హైదరాబాద్ జూన్ 25 (నిఘా న్యూస్):**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు బుధవారం తీర్పు వెలువరించింది. మూడు నెలల్లోగా అనగా సెప్టెంబర్ 30 నాటికి తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు స్పష్టం చేసింది. తెలంగాణ లో గడువు ముగిసినప్పటకీ, ఏడాదిన్నర కాలంగా స్థానిక సంస్థలకు సెప్టెంబర్ 30 లోపు దాఖలయ్యాయి. వీటిపై బుధవారం జస్టిస్ మాధవి దేవి బెంచ్ విచారణ జరిపి, తీర్పు వెలువరించింది. సెప్టెంబర్ 30 నాటికి ఎన్నికలు నిర్వహించాలని కోర్టు ఆదేశించింది. 2024 జనవరి 31వ తేదిన సర్పంచుల పదవీ కాలం ముగిసింది. ఏడాదిన్నరగా ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదు. కనుక సకాలంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేలా ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలంటూ దాఖలైన పిటిషన్లపై సోమవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈక్రమంలో బీసీ రిజర్వేషన్ల వల్ల ఎన్నికల నిర్వహణ ఆలస్యమైందని, పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి నెల రోజుల గడువు కావాలని ప్రభుత్వం తరపున అదనపు అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. అయితే ప్రభుత్వం నిర్ణయం వెలువరించిన తర్వాత, ఎలక్షన్ నిర్వహించడానికి సుమారు 60 రోజుల సమయం కావాలని రాష్ట్ర ఎన్నికల సంఘం తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇరు వైపుల వాదనలు అనంతరం కోర్టు ..మిగతా 2లో

# జగన్ భూతాన్ని.... రాజకీయ సమాధి చేస్తాం

**ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు వెనకాడుతున్న వారికి బాబు భరోసా**

**నేను ఏమరు పాటుగా లేను**

**ప్రభుత్వం కంటిన్యూ అయ్యేలా జాగ్రత్తలు తీసుకుంటున్నాను**

**పీవీ ప్రపంచీకరణతో దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడింది**

**ఒకప్పుడు పారిశ్రామికవేత్తలతో మాట్లాడేందుకు నేతలు వెనుకాడేవారు**

**ఫిక్కీ జాతీయ కార్యవర్గ సమావేశంలో చంద్రబాబు**

**పరిశ్రమలకు అనుకూలంగా ప్రభుత్వ విధానాలు : ఫిక్కీ కితాబు**




**విజయవాడ జూన్ 25 (నిఘా న్యూస్):**

రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఏపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం కల్పిస్తోందని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) ప్రశంసించింది. విజయవాడలో జరిగిన ఫిక్కీ జాతీయ కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు ప్రతినిధులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ భూతాన్ని మళ్లీ రాకుండా చూసుకుంటాం ఫిక్కీ సమావేశంలో సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు. విజయవాడలో ఫిక్కీ ఆధ్వర్యంలో జాతీయ కార్యనిర్వాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వైసీపీ ఐదేళ్ల పాలనపై ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భూతాన్ని మళ్లీ రాకుండా చూసుకుంటామంటూ పారిశ్రామిక వేత్తలకు, పెట్టుబడిదారులకు చంద్రబాబు హామీ ఇచ్చారు. పెట్టుబడిదారులకు గత ప్రభుత్వం పాలనలో బ్యాడ్ ఎక్స్‌పీరియన్స్ ఎదురైంది. ఆ ఐదేళ్ల పాలన గురించి ఆలోచించొద్దు. ఏపీలో టీడీపీ హయాంలో తీసుకొచ్చిన కంపెనీలను గత ప్రభుత్వం తరిమేసింది. మళ్లీ ..మిగతా 2లో

## ప్రభుత్వ పాఠశాలల్లో... పెరుగుతున్న విద్యార్థుల సంఖ్య

**పదవ తరగతి ఉత్తీర్ణులైన వారు ఇంటర్లో చేరడం తక్కువైంది**

**అదనపు కలెక్టర్లు పాఠశాలలను సందర్శించాలి**

**అధికారులకు సూచించిన సీఎం రేవంత్ రెడ్డి**



2


## అమ్మకానికి భార్యా భర్తల శృంగారం

**డబ్బుల కోసం యువ దంపతుల నీచమైన చర్య**

**తమ ప్రైవేటు శృంగార దృశ్యాలను వెబ్ సెట్ లో పెట్టి డబ్బు సంపాదన**

**ఎక్కువ డబ్బులు ఇస్తే వారికి లైవ్‌లో..**

**ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసుల కేసు నమోదు**



**అంబర్ పేట జూన్ 25(నిఘా న్యూస్):**

డబ్బు ఎంతటి పనైనా చేయిస్తుందనే జగమెరిగిన సత్యం. ఒక్కొక్కరు ఒక్కో పని చేసి డబ్బును సంపాదిస్తుంటారు. అయితే ఇద్దరు భార్యాభర్తలు (దంపతులు) డబ్బు సంపాదన కోసం ఆశ్చర్య గొలిపే జుగుప్సాకరమైన, నీచాతినీచమైన పనికి ఒడి గట్టారు. భార్య భర్తలు ఇద్దరు నిస్సిగ్గుగా వ్యవహరిస్తు సభ్యసమాజం ఏమనుకుంటుందో నని ఆలోచించకుండా డబ్బును సంపాదించ దానికి భిన్నమైన ..మిగతా 2లో



## బాబు హామీలకు మోసం గ్యారంటీ

**క్యూఆర్ కోడ్ నొక్కి చంద్రబాబు మోసాలు ప్రచారం చేయాలి**

**పార్టీ నేతలకు జగన్ దిశానిర్దేశం**

**అమరావతి జూన్ 25 (నిఘా న్యూస్):**

ప్రభుత్వ వైఫల్యాలపై క్యూ ఆర్ కోడ్‌తో ప్రజలకు వివరించాలని పార్టీ నేతలకు జగన్ దిశానిర్దేశం చేశారు. బాబు హామీ..మోసం గ్యారంటీ అనే పేరుతో ప్రచారం చేయాలన్నారు. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఏపీ ప్రభుత్వం ఐదు వారాల ప్రచార ఉద్యమం ప్రకటించారు. తాడేపల్లిలో పార్టీ ముఖ్య నేతలతో సమావేశం అయిన ఆయన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. “రీకాలింగ్ చంద్ర బాబూస్ మ్యానిఫెస్టో” పేరుతో క్యాంపెయిన్‌ను ప్రారంభించాలని ఆదేశించారు. ఈ క్యాంపెయిన్‌లో ..మిగతా 2లో

## జులై 1 నుంచి పాత వాహనాలకు నో పెట్రోల్

**సర్కార్ కీలక నిర్ణయం**

**ప్రభుత్వ ఆదాయం పేదలకు తీవ్ర నష్టం!**



**న్యూఢిల్లీ జూన్ 25 (నిఘా న్యూస్):**

2025 జూలై 1 నుంచి పాత వాహనాలకు పెట్రోల్ బంకుల్లో ఇంధనం నింపరు. కొత్త రూల్స్ ప్రకారం ఇకపై 10 సంవత్సరాల కంటే పాత డీజిల్ వాహనాలకు, 15 సంవత్సరాల కంటే పాతవైన పెట్రోల్ వాహనాలకు ఇంధనం నింపడం నిషేధం. ఈ నయా రూల్ కనుక అమల్లోకి వస్తే, ఆటో మొబైల్ రంగంలో సేల్స్ పెరుగుతాయి. ప్రభుత్వానికి కూడా పన్నుల రూపంలో భారీగా ఆదాయం చేకూరుతుంది. అయితే దీని వల్ల చిన్నచిన్న వ్యాపారులు, సాధారణ కార్మికులు, మధ్య తరగతి ..మిగతా 2లో




## ఆయుధాల వ్యాపారం కోసం యుద్ధాలను ప్రేరేపిస్తున్న అమెరికా

**ప్రపంచంలోని అరుదైన ఖనిజ సంపదల కోసం ప్రపంచ పోలీసుగా అవతారం**

**యుద్ధాలు సృష్టించి ఆయిల్, గ్యాస్, గనుల దోపిడి**

**ప్రపంచంలో 104 యుద్ధాలు అమెరికా ప్రేరేపించినవే**

**ప్రపంచంపై అమెరికా ఆధిపత్య ధోరణి వ్యతిరేకించండి**

**అంతర్జాతీయ న్యాయ చట్టాలను ఉల్లంఘిస్తున్న అమెరికా**

**వామపక్ష పార్టీ నాయకుల ఆందోళన**

2

## మంత్రివర్గంలో రెడ్లకు స్థానం

**జాతీయ కాంగ్రెస్ నేతలు ఆలోచిస్తున్నారని వెల్లడించిన టీపీసీసీ చీఫ్**

**బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రచారాన్ని నమ్మొద్దని విజ్ఞప్తి**



2

## ఇంటింటికి కూటమి పథకాల ప్రచారం

**కార్యకర్తలతో మాట్లాడుతాం ఫీడ్ బ్యాక్ తీసుకుంటాం: మంత్రి లోకేష్**

**అమరావతి జూన్ 25 (నిఘా న్యూస్):**

ఇకపై ప్రతిరోజూ ప్రజలు, కార్యకర్తలతో మాట్లాడి ఫీడ్ బ్యాక్ తీసుకుంటామని మంత్రి నారా లోకేష్ అన్నారు. మచిలీపట్నంలో నిర్వహించిన ఉత్తమ కార్యకర్తల సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ విజయాలను జులై 2 నుంచి ఇంటింటికీ తీసుకెళ్లాలని సూచించారు. కూటమిలో మనది పెద్దన్న పాత్ర అని, సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ఓర్పు, సహనంతో ..మిగతా 2లో



# జగన్ భూతాన్ని రాజకీయ సమాధి చేస్తాం

**మొదటి పేజీ తరువాయి...**

ఆ భూతం అధికారంలోకి వస్తే మా పరిస్థితి ఏమిటని కొందరు అడుగుతున్నారు. ఆ భూతం మళ్లీ రాదు. నేను పారిశ్రామిక వేత్తలకు, పెట్టుబడి దారులకు నాది హామీ. నేను ఈసారి ఏమరుపాటుగా లేను. ప్రభుత్వం కంటిన్యూ అయ్యేలా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నాను. కేంద్రంలో ఎన్డీయే కంటిన్యూ అయింది కాబట్టే దేశం అభివృద్ధి వైపు పరుగులు పెడుతోంది. కేంద్రం సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం అని చంద్రబాబు అన్నారు.గతంలో నాటి ప్రధాని పీవీ నరసింహారావు ప్రపంచీకరణకు (గ్లోబలైజేషన్) పచ్చజెండా ఊపడం వల్లే దేశ ఆర్థిక వ్యవస్థ గాడిన పడిందని తెలిపారు. పీవీ నరసింహారావు ఆ నిర్ణయం కొన్ని తప్పనిసరి పరిస్థితుల్లో తీసుకున్నారని కొందరు చెబుతున్నప్పటికీ, ఆ చర్య దేశానికి ఎంతో మేలు చేసిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, మనం ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటర్ వంటి ఆధునిక సాంకేతికతల గురించి మాట్లాడుకుంటున్నామని ఆయన అన్నారు. వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఫిక్కీ వంటి సంస్థలు దేశ పారిశ్రామిక ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.గతంలో తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పారిశ్రామికవేత్తలతో మాట్లాడి రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించేందుకు అనేకసార్లు దావోస్ వంటి ప్రపంచ ఆర్థిక సదస్సులకు హాజరయ్యానని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఒకప్పుడు వ్యాపారవేత్తలతో రాజకీయ నాయకులు పెద్దగా మాట్లాడేవారు కాదు. దావోస్ వెళ్తామంటే, ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళ్తాయని వద్దని సలహా ఇచ్చేవారు. అయినా నేను వెళ్ళాను, పారిశ్రామికవేత్తలతో చర్చించి రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి ప్రయత్నించాను" అని ఆయన తన అనుభవాలను పంచుకున్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి పారిశ్రామిక ప్రగతి కీలకమని, ఆ దిశగా ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.సమావేశంలో ఫిక్కీ ప్రతినిధులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు, తీసుకుంటున్న చర్యలు పరిశ్రమల అభివృద్ధికి ఎంతగానో దోహద పడుతున్నాయని కొనియాడారు. ముఖ్యంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) విషయంలో చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం చూపుతున్న చొరవను వారు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న "స్వర్ణాంధ్ర విజన్ 2047" లక్ష్యాలను సాకారం చేసేందుకు తమవంతు సంపూర్ణ మద్దతు ఉంటుందని ఫిక్కీ జాతీయ కార్యవర్గం ప్రభుత్వానికి హామీ ఇచ్చింది.

## సెప్టెంబర్ 30 లోపు స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

**మొదటి పేజీ తరువాయి...**

తీర్పు రిజర్వ్ చేసింది. ఇక తాజాగా బుధవారం జస్టిస్ టి. మాధవి దేవి బెంచ్ తీర్పు వెల్లడించింది. మూడు నెలల్లోగా అనగా సెప్టెంబర్ 30 లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని తీర్పు వెల్లడించారు. దీంతో సర్పంచ్ ఎలక్షన్లపై ఒక క్లారిటీ వచ్చే అవకాశం ఉందంటున్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి ముఖ్య ఆధారం స్థానిక సంస్థలు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పాలనా వ్యవహారాలు చూడటంలో స్థానిక సంస్థలదే కీలక పాత్ర. వీటికి సకాలంలో పాలక మండలిని ఎన్నుకుంటేనే అభివృద్ధి పనులు ముందుకు కొసాగుతాయి. అయితే తెలంగాణలో స్థానిక సంస్థల పదవీకాలం ముగిసి సుమారు ఏడాదిన్నర కాలం అవుతోంది. ప్రభుత్వం వీటి ఎన్నికల నిర్వహణపై ఎలాంటి స్పష్టత ఇవ్వడం లేదు. దీంతో తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించేలా ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై సోమవారం నాడు హైకోర్టు విచారణ చేపట్టింది. గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ, ఇంకా ఎందుకు నిర్వహించలేదని ఈ సందర్భంగా న్యాయస్థానం ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఇక తాజాగా మూడు నెలల్లోగా ఎన్నికలు నిర్వహించాలని తీర్పు వెల్లడించింది.

## బాబు హామీలకు మోసం గ్యారంటీ

**మొదటి పేజీ తరువాయి...**

భాగంగా క్యూఆర్ కోడ్‌ను ఉపయోగించి చంద్రబాబు మోసాలను ప్రజలకు తెలియ జేయాలని జగన్ సూచించారు. తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు తల్లికి వందనం, స్త్రీ నిధి, ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం లాంటివి అమలు చేయడంలో విఫలమైందని ప్రజలకు తెలియచెప్పాలని జనగ్ సూచించారు. క్యూఆర్ కోడ్‌ను ప్రజలకు అందజేస్తుంది, దీనిని స్కాన్ చేస్తే చంద్రబాబు మోసాలకు సంబంధించిన వివరాలు వస్తాయని జగన్ తెలిపారు. గత ఏడాది ఎగ్గొట్టిన మొత్తం, ఈ ఏడాది రావలసిన సంక్షేమ నిధుల వివరాలు క్యూ ఆర్ కోడ్ ద్వారా ప్రజలకు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ క్యూఆర్ కోడ్ ద్వారా ప్రభుత్వ వైఫల్యాలు, మోసపూరిత హామీలను ఇంటింటికీ చేర్చడం ఈ క్యాంపెయిన్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమం 4 నుండి 5 వారాల పాటు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుందని వైసిపి నాయకులు కార్యకర్తలు ఈ క్యాంపెయిన్‌ను గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విస్తృతంగా నిర్వహించి, ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. ఇంటింటికి వెళ్లి క్యూ ఆర్ కోడ్ బటన్ నొక్కి చంద్రబాబు మోసాలను ప్రచారం చేయాలన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఒక సంవత్సరంలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని జగన్ అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు విఫలమైందని, ముఖ్యంగా మహిళల కోసం హామీ ఇచ్చిన స్త్రీ నిధి, తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం వంటి హామీలు నెరవేరలేదన్నారు. వైసిపి పాలనలో అమలు చేసిన జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన పథకాల కింద బకాయిలు చెల్లించకపోవడం వల్ల విద్యార్థులు చదువు మానేసి ఉపాధి కోసం వెతుక్కోవాల్సి వస్తోందన్నారు. రైతులకు కనీస మద్దతు ధర అందడం లేదని, నష్టంతో ధాన్యం అమ్ముకోవాల్సి వస్తోందని, రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని జగన్ అన్నారు. ప్రభుత్వం విపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుని, అక్రమ కేసులు పెట్టి, పోలీసులను దుర్వినియోగం చేస్తోందని జగన్ ఆరోపించారు.సత్తెనపల్లి, పొడిలి, రెంటపల్ల వంటి ఊరిలో తన సందర్శనలపై పోలీసు ఆంక్షలు విధించడం ద్వారా ప్రభుత్వం రాజకీయ దురుద్దేశంతో వ్యవహరిస్తోందని, ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన అన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ క్యూఆర్ కోడ్‌ను రాష్ట్రవ్యాప్తంగా పంచి, ప్రజలకు ప్రభుత్వ వైఫల్యాలను వివరించాలని జగన్ సూచించారు. ఈ క్యాంపెయిన్ ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి, 2029 ఎన్నికల్లో వైసీపీని మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చే లక్ష్యంతో పని చేయాలన్నారు.

## ఇంటింటికి కూటమి పథకాల ప్రచారం

**మొదటి పేజీ తరువాయి...**

ప్రజల్లోకి వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కార్యకర్తలకు తెలిపారు. ఇకపై పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, తాను ప్రతీ రోజు ఐదుగురు ప్రజలు, ఐదుగురు కార్యకర్తలతో మాట్లాడి ప్రభుత్వ కార్యక్రమాల అమలు తీరు, పార్టీ అంతర్గత సమస్యలపై ఫీడ్ బ్యాక్ తీసుకుంటామని అన్నారు. కమ్యూనికేషన్ గ్యాప్ వల్ల కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయని పార్టీ కోసం కష్టపడిన ఏ ఒక్క కార్యకర్తను విస్మరించేది లేదని స్పష్టం చేశారు.

**అదే పార్టీ విధానం**

గత ఎన్నికలకు ముందు బాబు సూపర్ సిక్స్, బాబు ష్యూరిటీ %-% భవిష్యత్తుకు గ్యారంటీ, ఎన్నికల తర్వాత మన టీడీపీ, సభ్యత్వం కార్యక్రమాల్లో కార్యకర్తలంతా చురుగ్గా పాల్గొన్నారన్నారు. పార్టీ కార్యకలాపాలను డిజిటల్ విధానంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానించి పని చేసిన వారిని గుర్తించాలన్నదే పార్టీ విధానమని చెప్పుకొచ్చారు. అధికారంలోకి వచ్చాక కేడర్‌ను మరువకుండా చంద్రబాబు, తాను ప్రతీ జిల్లాకు వెళ్లినపుడల్లా కార్యకర్తలను కలుస్తున్నామన్నారు. పార్టీ అధినేత నుంచి కార్యకర్త వరకు పార్టీ ఆదేశాలను అమలు చేస్తామని మంత్రి వెల్లడించారు.

**ప్రజల్లోకి తీసుకెళ్లండి.**

తెలుగుదేశం పార్టీ ఒక కుటుంబమని పార్టీ సంస్థాగత విషయాలు, సమస్యలపై చంద్రబాబుతో ఎప్పటికప్పుడు చర్చిస్తున్నట్లు తెలిపారు. 10 నిర్ణయాల్లో ఒక తప్పు జరగొచ్చని, తప్పులున్నప్పుడు వివిధ స్థాయిల్లో నాయకుల ద్వారా తమ దృష్టికి తెస్తే సరిదిద్దుకుంటామని చెప్పారు. జులై 2 నుంచి ప్రతిఒక్కరూ గడపగడపకు వెళ్లి గత ఏడాది కాలంలో మనం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. బాబు సూపర్ సిక్స్ కార్యక్రమాలన్నింటినీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వృద్ధులకు నాలుగు వేల పెన్షన్ అందజేస్తున్నామని తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయబోతున్నామని లోకేష్ ప్రకటించారు.

**అలాంటి వాటిని ప్రజలు హర్షించరు..**

అహంకారం, ఇగోలను ప్రజలు హర్షించరన్నారు. గత పాలకులు అహంకారంతో వ్యవహరించడం వల్లే 151 కాస్తా 11కు పడిపోయిందన్నారు. ఎవరైనా నాయకులు తప్పుగా ప్రవర్తిస్తే ఆ ప్రభావం పార్టీపై పడుతుందని అన్నారు. ప్రజల్లోకి వెళ్లి ఓర్పు, సహనంతో వారు చెప్పే సమస్యలను వింటూ పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. గత ప్రభుత్వం కక్షసాధింపుతో నిలిపివేసిన ఉపాధి హామీ, నీరు %-% చెట్టు బిల్లులను 90 శాతం వరకు క్లియర్ చేశామని.. మిగిలినవి కూడా జులైలోగా అందజేసే ఏర్పాటు చేస్తామన్నారు. కార్యకర్తలపై గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు, పెండింగ్ బిల్లులు వంటి సమస్యలుంటే మంగళగిరి కేంద్ర కార్యాలయానికి వచ్చి పరిష్కరించుకోవాలని మంత్రి లోకేష్ తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో... పెరుగుతున్న విద్యార్థుల సంఖ్య

**హైదరాబాద్ జూన్ 25(నిఘా న్యూస్):**

తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం విద్యను బలోపేతం చేసేందుకు అనేక చర్యలు తీసుకున్నదని అన్నారు. అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని సీఎం సూచించారు. కమాండ్ కంట్రోల్ కార్యాల్యంలో విద్యాశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి 48 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారని సీఎంకు అధికారులు వివరించారు. పెరిగిన విద్యార్థులకు అనుగుణంగా నూతన గదులు నిర్మించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు అవసరమైన వసతులను పాఠశాలల్లో కల్పించాలని, గ్యాస్ కట్టెల పొయ్యిల బాధ లేకుండా మధ్యాహ్న భోజనం తయారు చేసే మహిళలకు సోలార్ కిచెన్లు ఏర్పాటుపై వెంటనే దృష్టి పెట్టాలని సూచించారు. పదో తరగతిలో ఉత్తీర్ణలవుతున్న విద్యార్థులకు, ఇంటర్‌లో చేరుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య తేడా ఎందుకు ఎక్కువగా ఉందని అధికారుల్ని ప్రశ్నించారు. పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా ఇంటర్‌లో చేరేలా చూడాలన్నారు. ఇంటర్ తర్వాత జీవనోపాధికి అవసరమైన స్కిల్డ్ కోర్సుల్లో శిక్షణ పొందొచ్చని, తద్వారా వారి జీవితానికి ఢోకా ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు.పదో తరగతిలో ఉత్తీర్ణులవుతున్న విద్యార్థుల సంఖ్యకు, ఇంటర్మీడియట్‌లో నమోదు అవుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య వ్యత్యాసం ఎక్కువ ఉండడంపై సీఎం అధికారులను ప్రశ్నించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా కచ్చితంగా ఇంటర్మీడియట్‌లో చేరేలా చూడాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, విద్యాశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అమ్మకానికి భార్యా భర్తల శృంగారం

**మొదటి పేజీ తరువాయి...**

మార్గాన్ని ఎంచుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బాగ్ అంబర్ పేట మల్లిఖార్జుననగర్ లో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఇదే బస్తీకి చెందిన నరేష్ తన భార్య ఇద్దరు కలిసి గత కొంతకాలంగా తమ ప్రైవేటు శృంగార దృశ్యాలను తాము క్రియేట్ చేసుకున్న వెబ్ సెట్ పెట్టి డబ్బు సంపాదించడం ప్రారంభించారు. ఆ వెబ్ సెట్ లిక్ ను ఇతరులకు పంపించి వారు చేసిన శృంగార దృశ్యాలను చూపిస్తూ తద్వారా ఆన్ లైన్ లో డబ్బులు వేయించుకుంటున్నారు. ఈ తంతు రూ.500 నుంచి మొదలై వేలల్లోకి వెళ్ళింది. డబ్బులు ఎక్కువ కొట్టిన వాళ్లు పది మంది అయ్యేవరకు వేచి చూసి వారికి లైవ్ శృంగార దృశ్యాలను చూపిస్తున్నారు. గత రెండు, మూడు నెలలుగా తాము భార్యా భర్తలమనే బంధాన్ని కూడా మరిచిపోయి డబ్బుకోసం విచ్చలవిడి తనానికి పాల్పడ్డారు. తన ఇంటి పైనే చుట్టూ ఎవరూ చూడకుండా పరదాలు కట్టి హెచ్డి కెమెరాలు పెట్టి ఈ పనికి ఒడిగడుతున్నారు. వీరు ఇలా చేస్తున్నారనే విషయం స్థానికంగా చర్చనీయంగా మారింది. అంతా ఆశ్చర్యానికి లోనయ్యారు. ఇది కాస్తా టాస్క్ ఫోర్స్ పోలీసులకు చేరింది. ఇందులో నిజం తెలుసుకోవడానికి ఓ టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ ప్లాన్ చేసి విషయం నిజమేనని తేల్చారు. ఇటీవల ఈస్ట్ జోన్ టాస్కోర్స్ పోలీసులు అతని ఇంటిపై దాడి చేసి భార్యాభర్తలను ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారికి సంబంధించిన సెల్ ఫోన్లను ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం అంబర్ పేట పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు కేసు పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నారు.

## ఆయుధాల వ్యాపారం కోసం యుద్ధాలను ప్రేరేపిస్తున్న అమెరికా

**కడప జూన్ 25 (నిఘా న్యూస్):**

అమెరికా,ఇజ్రాయిల్ సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిస్తూ కడప లోని అంబేద్కర్ సర్కిల్ నందు వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం, భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ), భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్-లైనిస్ట్ )లిబరేషన్, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లినినిస్ట్)న్యూ డెమోక్రసీ, ఆర్.సి.పి., ఆర్.ఎం.పి.ఐ. ఫార్వర్డ్ బ్లాక్ సంయుక్తంగా ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ, నిరసన చేపట్టారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ అమెరికా ప్రపంచంపై ఆధిపత్య ధోరణి ప్రదర్శిస్తోందని, ప్రపంచంలో ఇప్పటివరకు జరిగిన 104 యుద్ధాలు అమెరికా మారణాయుధాల వ్యాపార లాభాల కోసం ఉద్దేశపూర్వకంగా ప్రేరేపించినవేనని వారు విమర్శించారు. ఒకవైపు ప్రపంచాన్ని ఉద్ధరించే వ్యాఖ్యలు చెప్పుతూ, మరోవైపు ప్రపంచంలో అనేక దేశాలలోని అత్యంత అరుదైన, విలువైన, నిక్షేపాలను, గనులను, ఆయిల్ ను, గ్యాస్ ను, దోపిడీ చేస్తోందన్నారు. నేడు ప్రపంచంలో జరుగుతున్న పాలస్తీనాపై ఇజ్రాయిల్ ఏకపక్ష యుద్ధం, ఇరాన్ పై ఇజ్రాయిల్,అమెరికా చేస్తున్న దాడులు, రష్యాపై ఉక్రెయిన్ ను ఉసిగొలుపుతున్న యుద్ధం, చైనాపై తైవాన్ ను రెచ్చగొడుతున్న ఉద్రిక్తతలు, ఉత్తర కొరియా దక్షిణ కొరియాల మధ్య ప్రేరేపిస్తున్న యుద్ధ మేఘాలు అమెరికా ప్రేరేపితాలేనని వారు గుర్తు చేశారు. అమెరికా స్వార్థపూరిత ఆయుధ వ్యాపార సైనిక కుట్రలను ప్రపంచం ముందు బహిర్గతం చేస్తున్న కమ్యూనిస్టు దేశాలను, అమెరికా తన మిత్ర దేశాలతో కలిసి అష్టదిగ్బంధం చేయటానికి ప్రయత్నిస్తోందని, ప్రజా అనుకూల ప్రభుత్వాలైన కమ్యూనిస్టు దేశాలు పోరాడుతున్నాయని వారు గుర్తు చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బాదుల్లా మాట్లాడుతూ అమెరికా దుర్మార్గాలకు, ఇజ్రాయిల్ దురాక్రమణలకు హద్దు పద్దు లేకుండా పోయిందని, వారిని ప్రశ్నించే దేశాలపై ఉగ్రవాదం ప్రేరేపిస్తున్నాయని తప్పుడు నిందలు వేసి, వారి వద్ద అణ్వాయుధాల తయారీ చేస్తున్నారని నెపం మోపి ఆ దేశాల ప్రజలను చంపుతున్నారని, భౌగోళికంగా అభివృద్ధిని నాశనం చేస్తున్నారని వీరిపై ప్రపంచ వ్యాప్తంగా ప్రజా నిరసనలు వస్తున్నాయని గుర్తు చేశారు. సిపిఐ (ఎం.ఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి బి.ఓబయ్య మాట్లాడుతూ అమెరికా దుశ్చర్యలను అమెరికా ప్రజలు అమెరికా సైన్యం హర్షించడం లేదని అయినా అమెరికా పాలకుల వైఖరిలో మార్పు రావడం లేదన్నారు. అంతర్జాతీయ న్యాయ చట్టాలను ఉల్లంఘించి అమెరికా అంతర్జాతీయ పోలీసుగా తన్ను తాను ప్రకటించుకొని దుర్మార్గాలకు పాల్పడుతోందని పేర్కొన్నారు. ఆర్. ఎస్.పి. జిల్లా కార్యదర్శి కె.సుబ్బరాయుడు మాట్లాడుతూ నరేంద్ర మోడీ దేశ అలీన విదేశాంగ విధానాన్ని విస్మరించి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ జపం చేస్తున్నారని మన దేశ దీర్ఘకాలిక మిత్రుడైన రష్యాపై ఉక్రెయిన్ ను అమెరికా రెచ్చగొట్టి యుద్ధం చేయిస్తూ ఉంటే అమెరికా శకుని నీతిని ప్రశ్నించకుండా దాటవేస్తోందన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డబ్ల్యూ.రాము, ఆర్.ఎం.పి.ఐ. జిల్లా కార్యదర్శి జి.రమణయ్య మాట్లాడుతూ పాలస్తీనా ఇరాన్లపై అమెరికా ఇజ్రాయిల్ దాడులు మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ ఖండించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ, సిపిఐ (ఎం.ఎల్) లిబరేషన్, ఆర్.ఎస్.పి, ఆర్.ఎం.పి.ఐ, ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు ఏ.రామ్మోహన్, బి.మనోహర్ ఎ.అన్వేష్, కే.శ్రీనివాసులు రెడ్డి, బి.దస్తగిరి రెడ్డి, సావన్ సుధాకర్ , గోపి, నరసింహ, నాగరాజు, కమ్యూనిస్టు అభిమానులు డాక్టర్ గోపాల్, శివారెడ్డి, వామపక్ష ప్రజాసంఘాల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## నాడు ఫ్యాక్షన్ హత్యలు.. నేడు ప్రేమ హత్యలు

**హైదరాబాద్ జూన్ 25 (నిఘా న్యూస్):**

లివింగ్ రిలేషన్‌షిప్ అనేది ఈ కాలంలో బాగా ట్రెండ్ అవుతోంది. ఇది ఇద్దరు వ్యక్తులు వారి ఇష్టపూర్వకంగా పెళ్లికి ముందే భార్యభర్తలుగా కలిసి జీవిస్తారు. ఈ మధ్య కాలంలో చాలా మంది పెళ్లికి ముందే తమ భాగస్వామితో కలిసి జీవిస్తున్నారు. దీనిని లివింగ్ రిలేషన్ షిప్ అని అంటారు. తాజాగా, ఈ లివింగ్ రిలేషన్ షిప్‌పై కాంగ్రెస్ మాజీ ఎంపీ వి.హనుమంతరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. లివింగ్ రిలేషన్ షిప్ వల్లే ప్రేమ హత్యలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం గాంధీ భవన్ లో వీహెచ్ మీడియాతో మాట్లాడారు. 'హై టెక్ సిటీలో కొలివింగ్‌ను ఆపాలని సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబును కోరుతున్నా. ఒకే హాస్టల్‌లో ఆడపిల్ల,మగ పిల్లలు కలిసి ఉంటున్నారు. హైదరాబాద్ నెంబర్ వన్ సిటీ కావాలంటే ఇలాంటి వాటిని కట్టడి చేయాలి. ఎన్ఎస్‌యూఐ విద్యార్థి విభాగం వీటి మీద దృష్టి పెట్టాలి. గతంలో ఫ్యాక్షన్ హత్యలు ఉండేవి. ఇప్పుడు సొంత భర్తను, కూతురు తల్లిని చంపడం అనేది దారుణం. ఇప్పుడు లవ్ మర్డర్స్ జరుగుతున్నాయి. ఇలాంటి వాటిని సోషల్ మీడియాలో ప్రచారం చేయొద్దని కోరారు. సమాజం ఎటు వైపు పోతుందని భయమేస్తుంది. నక్సలైట్ల హత్యల విషయంలో హ్యూమన్ రైట్స్ సభ్యులు మాట్లాడుతారు. ప్రేమ హత్యలపై ఎందుకు మాట్లాడటం లేదు. ఇలాంటి ప్రేమ హత్యల్ని హ్యూమన్ రైట్స్ టేక్ అప్ చేయాలి. సైకాలజిస్టులు, ఇంటలెక్చువల్స్ ఆలోచన చేయాలి. ఎక్కడో తప్పు జరుగుతుందో తెలుసుకొని వాటిని అరికట్టే ప్రయత్నం చేయాలని సూచించారు.

## మంత్రివర్గంలో రెడ్లకు స్థానం

**హైదరాబాద్ జూన్ 25 (నిఘా న్యూస్):**

తెలంగాణలో రెడ్లకు మంత్రివర్గం లో స్థానం కల్పించాలని విషయంపై జాతీయ నేతలు ఆలోచిస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. బీఆర్ఎస్ సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు ఎంతమాత్రం విశ్వసించవద్దని విజ్ఞప్తి చేశారు. బుధవారం గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టారు. "కాంగ్రెస్ హయాంలో రాష్ట్రంలో సాగుతున్న సామాజిక న్యాయం మరే ప్రభుత్వ హయాంలోనూ జరగలేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే పథకాలను ప్రవేశపెట్టింది. దీనికి నిదర్శనమే హుజూరాబాద్ ఉప ఎన్నికల సమయంలో హడావుడిగా దళితబంధు పథకాన్ని తీసుకురావడం" అని మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుతంగా పరిపాలన అందిస్తోందని, దీనిని చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ నాయకులు సామాజిక మాధ్యమాల్లో కట్టుకథలతో దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి కంటే, కేవలం 18 నెలల తమ కాంగ్రెస్ పాలనలోనే ఎక్కువ అభివృద్ధి చేసి చూపించామని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పరిస్థితి ఏమిటో, వారి పాలనలో రాష్ట్రం ఎంత నష్టపోయిందో ప్రజలందరికీ బాగా తెలుసు. రాష్ట్ర ప్రజల అవసరాలను, రాష్ట్ర హక్కులను గత ప్రభుత్వం పూర్తిగా తాకట్టుపెట్టింది" అని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించిన అంశంపై తమ ప్రభుత్వం లోతుగా అధ్యయనం చేస్తోందని, అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే దీనిపై ఒక స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటిస్తామని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ప్రజలకు వాస్తవాలు వివరించి, భారాస చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు.

## శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర విజయవంతం

**మొదటి పేజీ తరువాయి...**

కలిసి అంతరిక్ష యాత్రను చేపట్టారు. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం బుధవారం 12:01గంటలకు ఫ్లోరిడాలోని నాసా కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి ఫాల్కన్-9 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. రాకేశ్ శర్మ తర్వాత అంతరిక్షంలో అడుగు పెట్టనున్న రెండో భారతీయుడిగా, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరనున్న తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా రికార్డులకెక్కనున్నారు. మీరు కూడా నా వెంటే'వ్యోమ నౌకలోకి వెళ్లడానికి ముందు శుభాంశు తనకు ఎంతో ఇష్టమైన 'ఫైటర్' సినిమాలోని 'వందేమాతరం' అనే పాటను విన్నారు. ప్రయోగం అనంతరం ఫాల్కన్ 9 రాకెట్‌లోని వ్యోమనౌక నుంచి మాట్లాడారు. నా ప్రియమైన దేశ ప్రజలకు నమస్కారం, 41 సంవత్సరాల తర్వాత మనం తిరిగి అంతరిక్షంలోకి వచ్చాం. ఇది అద్భుతమైన ప్రయాణం. సెకనుకు 7.5 కిలోమీటర్ల వేగంతో భూమి చుట్టూ తిరుగుతున్నాం. నా ప్రయాణం ఐఎస్ఎస్‌కి వెళ్లడానికి కాదు, భారత్ చేపడుతున్న మానవ అంతరిక్ష కార్యక్రమానికి పునాది. మీరందరూ ఈ ప్రయాణంలో భాగం కావాలని నేను కోరుకుంటున్నాను. నాతో పాటు మీరు కూడా గర్వంతో ఉప్పొంగాలి. భారతదేశ మానవ అంతరిక్ష కార్యక్రమాన్ని ప్రారంభిద్దాం. జై హింద్! జై భారత్!" అని చెప్పారు.

**శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్రపతి, ప్రధాని మోదీ**

శుభాంశు శుక్లా రోదసి యాత్ర విజయవంతమవడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుభాంశు శుక్లాకు శుభాకాంక్షలు తెలిపారు. శుభాంశు బృందం సరికొత్త చరిత్రను సృష్టించిందని, భారత అంతరిక్ష చరిత్రలో ఇదో కొత్త మైలురాయి అని రాష్ట్రపతి అన్నారు. ఈ యాత్రపై రోదసి యాత్రపై దేశం మొత్తం గర్వపడుతోందని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఐఎస్ఎస్‌కు వెళ్లే తొలి భారతీయుడు శుభాంశు కానున్నారని ప్రధాని మోదీ అన్నారు. 1.4 బిలియన్ ప్రజల ఆశలు, ఆకాంక్షలను తనతో తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. శుభాంశు బృందం విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## జులై 1 నుంచి పాత వాహనాలకు నో పెట్రోల్

**మొదటి పేజీ తరువాయి...**

కుటుంబాలపై భారీగా ఆర్థిక భారం పడే అవకాశం ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దేశ రాజధాని నగరం దిల్లీలో 2025 జూలై 1 నుంచి ఈ కొత్త విధానం అమల్లోకి వస్తుంది. అందువల్ల పాత వాహనాలకు పెట్రోల్ బంకుల్లో ఇంధనం నింపరు. ఎందుకంటే పెట్రోల్ బంకుల్లో ఆటోమేటెడ్ నంబర్-ప్లేట్ రికగ్నిషన్ (ఏఎన్‌పీఆర్) కెమెరాలు ఉంటాయి. ఇవి వాహన డేటా బేస్‌ను సులువుగా గుర్తిస్తాయి. కనుక బంకు వాళ్లు పాత వాహనాల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ ఇంధనం నింపడానికి వీలుపడదు.

**ఆటో సేల్స్ పెరుగుతాయ్- ప్రభుత్వానికి పన్నులు వస్తాయ్**

కొత్త రూల్స్ వల్ల జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్)లోని సుమారు 1.8 మిలియన్ల ఫోర్-వీలర్స్, 4.4 మిలియన్ల ద్విచక్ర వాహనాలు ప్రభావితం కానున్నాయి. అంతేకాదు నోయిడా, గురుగ్రామ్, ఘజియాబాద్ మొదలైన కీలక పట్టణ కేంద్రాల్లోనూ ఇదే పరిస్థితి ఉండనుంది.

గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జీటీఆర్ఐ) నివేదిక ప్రకారం, 1.8 మిలియన్ పాత వాహనాలను కొత్త వాటితో భర్తీ చేయాల్సి ఉంటుంది. అంటే పాత కార్ల స్థానంలో సగటున రూ.15 లక్షల ధర కలిగిన కొత్త కార్లను కొంటే, ఆటో పరిశ్రమకు రూ.2.7 లక్షల కోట్ల ఆదాయం వస్తుంది. కేంద్ర ప్రభుత్వానికి జీఎస్టీ, కంపెన్సేషన్ సెస్ (ఎక్స్-షోరూం ధరలో 55 శాతం) రూపంలో సుమారుగా రూ.1,35,000 కోట్లు ఆదాయం వస్తుంది. దిల్లీ రాష్ట్ర ప్రభుత్వానికి రోడ్డు పన్నులు, డీజిల్ సర్‌ఛార్జీల రూపంలో దాదాపు రూ.42,187 కోట్లు మేర ఆదాయం చేకూరుతుంది. ఇక 4.4 మిలియన్ల పాత టూ-వీలర్‌లను కొత్త వాటితో భర్తీ చేస్తే, ఆ ఆదాయం మరింత భారీగా ఉంటుంది.

# తనపై ఆరోపణలకు బహిరంగ చర్చకు సిద్ధం

**మండలాధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్**



**ప్రొద్దుటూరు, జూన్ 25 (నిఘా న్యూస్):** కొత్తపల్లి సర్పంచ్ శివచంద్రారెడ్డి తనపై చేసిన ఆరోపణలు నిరూపించాలని ప్రొద్దుటూరు మండలాధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్ అన్నారు. బుధవారం స్థానిక వసంత పేటలోని వైసీపీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి తనపై పలు విమర్శలు చేశారని, తాను 2002లో తిరుపతిలో సర్వెంట్ గా పని చేశానని, 1997లో తాను సోముల వారిపల్లె పంచాయతీలో కరస్పాండెంట్ గా స్కూల్ ఏర్పాటు చేస్తే ప్రస్తుత ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రారంభించారని, 2006 ఎన్నికలలో తనకు ఎంపీటీసీ గా అవకాశం ఇవ్వాలని చూసి తర్వాత పలు కారణాల వలన ఇవ్వలేని కారణంగా ఆయనే తనకు రేషన్ డీలర్ గా అవకాశం కల్పించడంతో పాటు తన షాపుని ప్రారంభించారని గుర్తు చేశారు. తరువాత కాలంలో తాను సోములవారిపల్లె పంచాయతీ సర్పంచిగా, ప్రస్తుతం ఎంపిపి గా వున్నానని, తాను అవినీతికి పాల్పడే వ్యక్తిని కాదని, అనుమానం వుంటే ఆయన సన్నిహితుడు జనార్ధనరెడ్డి ద్వారా తెలుసుకోవాలని శివచంద్రారెడ్డికి సూచించారు. గండికోట మునక సమయంలో పునరావాసానికి తనకు అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి 6 లక్షల 75 వేల రూపాయలు అందించారని వివరించారు. ఆయన తనపై చేసిన ఆరోపణలను వారి ప్రభుత్వంలో న్యాయపరంగా విచారించాలని స్పష్టం చేశారు. తన గోదాముకు విద్యుత్ ఎన్ఓసి లేదని శివచంద్రారెడ్డి ఆరోపించడంలో నిజం లేదన్నారు. గతంలో శివచంద్రారెడ్డి తమ పార్టీలో వున్న సమయంలో జగన్ అపాయింట్మెంట్ కోరగా, అతనికి అపాయింట్మెంట్ ఇచ్చేందుకు అతని అవినీతి కారణంగా జగన్ తిరస్కరించారని వివరించారు. ఒక పంచాయతీ సర్పంచి గ్రామానికి సేవ చేస్తూ, గ్రామస్థుల సమస్యలు తీర్చాలే కానీ నియంతలా వ్యవహరిస్తూ వారి భూములను ఆక్రమించడం ఏమాత్రం సరి కాదన్నారు. కొత్తపల్లి పంచాయతీలో చాలామంది భూములను శివచంద్రారెడ్డి ఆక్రమిస్తే వారు ఆయనతో వాగ్వాదాలకు దిగలేని స్థితిలో తక్కువ మొత్తానికి విక్రయిస్తున్నారని ఆరోపించారు. వెంచర్లు వేసిన భూమిలో శివచంద్రారెడ్డి అక్రమంగా గడ్డి కయ్యల విక్రయం చేస్తున్నారన్నారు. ఆయన నగదు లెక్కించే యంత్రం కూడా తెప్పించుకున్నారని, దాదాపు 250 కోట్ల రూపాయల ఆస్తిని ఆయన సర్పంచ్ అయ్యాక సంపాదించారని విమర్శించారు. కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని తన పది సెంట్ల భూమి విషయంలో కూడా శివచంద్రారెడ్డి డైరెక్షన్ లోనే 19వ వార్డు కౌన్సిలర్ మునీర్ నకిలీ డాక్యుమెంట్ లతో ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. 1980లో ఆ భూమి నరసింహులు అనే వ్యక్తి బషీర్ అహ్మద్ కు విక్రయించారని, తర్వాత వీరు కొన్నట్టు నకిలీ డాక్యుమెంట్ సృష్టించారని అందులో వారు పొందుపరిచిన డాక్యుమెంట్ నెంబర్ 547/1980 బుగ్రసాధు మఠంలోని చేనేత కులస్థుని ఆస్తి గా రిజిస్ట్రార్ కార్యాలయంలో వుందని, అదేవిధంగా డాక్యుమెంట్ రైటర్ పెరుగు కొండయ్య రెన్యువల్ కూడా 1985లో చేసుకున్నారని, రెండు వేల రూపాయల సబ్ రిజిస్ట్రార్ విలువకు 500 రూపాయల స్టాంప్ ఎవరైనా వాడతారా అని ప్రశ్నించారు. శివచంద్రారెడ్డి తనపై చేసిన ఆరోపణలపై ఆయన కాణిపాకమే కాక మరో చోట అయినా ప్రమాణం చేస్తే తాను, తన భార్య, చిన్న కుమారుడు కూడా ప్రమాణానికి సిద్ధమని తెలిపారు. స్థలం, తేదీ, సమయం ఆయనే తెలపాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సతీమణి, సోములవారిపల్లె సర్పంచ్ ప్రశాంతి, శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

## బస్తీ దవాఖానను సందర్శించిన కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



**మల్కాజిగిరి, జూన్ 25 (నిఘా న్యూస్)** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బిజెఆర్ నగర్‌లో బుధవారం స్థానిక కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన బస్తీ దవాఖానను సందర్శించారు. దీనిలో వాక్సినేషనన్ సెంటర్‌ను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కషప్, బస్తీ దవాఖాన సిబ్బంది స్వప్న, జ్యోతి, భావిక, చంద్ర కాంతా,శైలజా,మంగమ్మ, భవాని తదితరులు పాల్గొన్నారు.

## మహామాయి దేవికి విశేష పూజలు అన్న ప్రసాద వితరణ



**ఉప్పల్, జూన్ 25 (నిఘా న్యూస్):** ఉప్పల్ లోని శ్రీ శివ శంకర మహా మాయి దేవాలయంలో జేష్ఠ మాస అమావాస్య సందర్భంగా అమ్మవారి విశేష పూజలు, అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత చారి,రాష్ట్ర విశ్వకర్మ,విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవన చైర్మన్ లాలుకోట వెంకటచారి ,కుందరం గణేష్ చారి, గోంగూలూరి శ్రీనివాస్ శర్మ, చింతోజు శ్రీనివాస్ చారి,ఉప్పోజి రాజగోపాల్ చారి,విజయ్,చోల్లేటి బ్రహ్మ చారి,శ్రీనివాస్, శ్రీధర్,పాలేర్ల గోపి, శ్రీనివాస్,రాజ మల్లేష్ చారి,బజార్ జగనాథ్ గౌడ్,శామీర్ పేట హనుమంత్ రెడ్డి,పర్వేజ్ సింగ్, మీనాంపల్లి బాలకృష్ణ, చిన్నం రాజు, ఏసురి యాదగిరి, బొమ్మగోని దాస్ గౌడ్, బుత్కూరి సాయి గౌడ్, మందుముల అంజిరెడ్డి, దానోజు ప్రవీణ్,కృష్ణ రెడ్డి, మార్నేని ఫణిందర్, మామిల్ల బాలరాజ్,గుండాల అనిల్ రెడ్డి, ముదిగొండ జగన్,నర్సింహా చారి,తీగ విఠల్ రావు,నర్సింగ్ రావు,నాని నాగరాజు, దువ్వాల రమేష్, తురాయి దాస్,మహేష్,జగన్,రామ్ ప్రకాష్,గోపి చారి,పసుపు నేటి రమేష్,వెంకటయ్య,కుమార్,భాస్కర్,చారి,గౌడ్,రాజు,సందీప్,మహేష్ కుమార్,భవాని శంకర్, సంతోష్,బంటి, శ్రీను,భూత్కూరి సాయి గౌడ్,శ్రీనివాస్ గౌడ్,గణేష్ గౌడ్,యది గౌడ్,వెంకటేష్ భక్తులు పాల్గొన్నారు.

## మల్లెల డేవిడ్‌ను సన్మానించిన గ్రామ పెద్దలు



**ఇల్లందు, జూన్ 25 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణం రెండవ వార్డ్ మాజీ కౌన్సిలర్ కటకం పద్మావతి ఆధ్వర్యంలో అంబేద్కర్ సేవా సంఘం ఇల్లందు మండల ప్రెసిడెంట్ మల్లెల డేవిడ్ ను ఘనంగా సన్మానించారు. ఇల్లందు పట్టణంలో ప్రజలకు డేవిడ్ అందిస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడుతూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లందు రోడ్లపై ఎటువంటి గుంతలు ఉన్న, ప్రజలు ఇబ్బందులు పడతారని,తన సొంత ఖర్చులతో ప్రజలకు హాని కలగకుండా ఆ గుంటలను పూడ్చి వేస్తారని ఆయన సేవలను గురించి వివరించారు. అనారోగ్యంతో ఉన్న బీదలకు ప్రతినెల నిత్యావసర సరుకులు అందజేస్తారని. ఇటువంటి మంచి మనసు ఉన్న డేవిడ్ ను సన్మానించడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో దేశవత్ నరహరి, బిక్షపతి, గంద్రాతి విల్సన్, ఎండి కాసిం,గుండా రాములు,ముత్యాల సురేష్, కలమ్మ, సాలయ్య, రాణి, వార్డు పెద్దలు, డేవిడ్ అభిమానులు, రెండవ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## జర్నలిస్టు సురేష్ కుటుంబానికి రాగిడి లక్ష రూపాయల సాయం

**ఉప్పల్ జూన్ 25(నిఘా న్యూస్):** ఇటీవల మృతి చెందిన దివంగత జర్నలిస్టు సురేష్ కుటుంబానికి మల్కాజ్ గిరి పార్లమెంటు బీఆర్ఎస్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి బుధవారం కళ్యాణపురిలోని సురేష్ నివాసానికి వెళ్లి సురేష్ కుటుంబానికి లక్ష రూపాయల చెక్కును ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్, బిఆర్ఎస్ నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.



## రంపచోడవరంలో శ్రీ నాగమ్మ తల్లి వార్షికోత్సవం



**రంపచోడవరం, జూన్ 25 (నిఘా న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం గ్రామంలోని ఐటీడీఏ కార్యాలయం సమీపంలోని శ్రీ నాగమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం నిర్వహించిన అన్న సంతర్పణ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలిత ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, డబ్బు వాయిద్యాలతో, హారతులు పట్టి, పూలమాలతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ అన్న సంతర్పణ కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు పదివేలు రూపాయలు నగదు,160 కిలోల బియ్యాన్ని విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మనదేశం, ధర్మ పరిరక్షణ కోసం అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు దాసరి ధర్మ రాజు, బత్తుల నానాజీ, పనగటి రాంబాబు, పసల గణేష్, ఉంగరాల మణిరత్నం, నరాలశెట్టి తాతీయులు, నాగ రమేష్, వీరాంజలి, దేశాల నరేష్, మళ్ల అధిశేషు, కాకర దుర్గారావు, బుల్లబ్బాయి ఆలయం కమిటీ సభ్యులు సత్యవతి, సీతా మహాలక్ష్మి, కారుకోడి పూజ, భూలక్ష్మి, వెంకన్న, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.


## విద్యార్థులకు నోట్ బుక్స్, స్టడీ మెటీరియల్ అందజేత

**హాజరైన మధుర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి**



**రామంతపూర్, జూన్ 25 (నిఘా న్యూస్):** రామంతపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్లో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చేయూత కార్యక్రమానికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ,మధుర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్స్ అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకంతో పాటు ప్లేట్లను పంపిణీ చేయడం జరిగింది. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలను కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ట్రస్ట్ చేయూతను అందించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను గత 26 సంవత్సరాల నుండి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని, పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు తన వంతు సహాయంగా నోట్ పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, ప్లేట్లు అందజేస్తున్నట్లు తెలిపారు. క్రీడా సామాగ్రి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం విద్యార్థులకు అందచేశారు. ఆర్థికంగాపై చదువులు చదవలేని విద్యార్థిని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు, విదేశీ చదువులు చదువుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ, వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగిందని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, గంధం నాగేశ్వరరావు, జహంగీర్, బోసాని పవన్, వంజరి సంతోష్, కిట్టు, ఆనంద్ యాదవ్, రాజు, వంశీ, ఉద్యమకారులు, మధుర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## కానాజిగూడ మరకత శ్రీలక్ష్మీ గణపతి ఆలయంలో హెూమం



**అల్వాల్, జూన్ 25 (నిఘా న్యూస్):** అల్వాల్ పట్టణ పరిధిలోని కానాజిగూడలో ప్రసిద్ధి చెందిన మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో బుధవారం అమావాస్య పురస్కరించుకుని ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాకులు డాక్టర్ సత్యనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో శ్రీవారికి ప్రత్యేక హెూమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్యనారాయణ శాస్త్రి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా చేపట్టే ప్రయత్నంలో భూదాన యజ్ఞంలో దాతలు పాల్గొని అభివృద్ధికి చేయూత ఇవ్వాలని కోరారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని మరకత శ్రీ లక్ష్మీ గణపతి అన్న ప్రసాదం ట్రస్టు ద్వారా ప్రతిరోజు దేవాలయంలోనూ, అదే విధంగా రైల్వే స్టేషన్ చిలకలగూడ చౌరస్తా వద్ద అన్న ప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్ కార్యాలకు భక్తులు విరాళాలు ఇవ్వాలని ఆయన కోరారు.

## పేదింటికి కాంగ్రెస్ సంక్షేమ పథకాలు

**జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి**



**మహేశ్వరం, జూన్ 25(నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, పార్టీ క్లస్టర్ కన్వీనర్ కంబాల పల్లి మదన్ పాల్ రెడ్డి అన్నారు. వీరు కో ఆర్డినేటర్ యుగంధర్ గౌడ్, సభ్యులు బండ వేణుగోపాల్, యాదయ్య ముదిరాజ్,జాపాల బలరామ్,శ్రీనివాస్ కురుమ,జ్ఞానేశ్వర్ చారీ, ఏకుల మహేందర్ తదితరులు మహేశ్వరం మండలంలోని పోరండ్ల,కోళ్ళపడుకల్, గట్టుపల్లి, పదుమటి తండ గ్రామలలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలసి గ్రామాలలో ప్రజా ప్రభుత్వం చేస్తన్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై స్థానిక ప్రజలకు ఉన్న అవగాహనను స్థానిక కాంగ్రెస్ నాయకులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎఐసిసి ఆదేశం మేరకు కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గంలో అడుగులు ముందుకు వేస్తోందన్నారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం డీసీసీ అధ్యక్ష పదవి మినహాయించి మిగిలిన కమిటీలన్ని దాదాపుగా రద్దు అయ్యాయన్నారు. పార్టీ కార్యక్రమాలను, అభివృద్ధి పనులను ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లి, పార్టీని మరింత బలోపేతం చేయాలన్న పిసిసి ఆదేశం మేరకు, పార్టీ సంస్థాగత ఎన్నికల పర్యవేక్షకుల సూచనలతో మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ కెఎల్అర్ సమన్వయంతో నియోజకవర్గంలో కమిటీల ఏర్పాటుకు కాంగ్రెస్ సిద్ధం అవుతోందని తెలిపారు. అందులో బాగంగా ప్రజా ప్రభుత్వం చేస్తన్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై స్థానిక ప్రజలకు ఉన్న అవగాహనను స్థానిక కాంగ్రెస్ నాయకులతో అడిగి తెలుసు కున్నట్టు తెలిపారు. ప్రజల్లో కూడా సంక్షేమ పథకాలు, కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని తెలిపారు.





## మాటూరులో రైతు భరోసా సంబరాలు

**ముటకొండూరు జూన్ 25 (నిఘా న్యూస్):** మోట కొండూరు మండలం మండల కేంద్రంలోని మాటూరు గ్రామంలోని రైతు వేదిక వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన రైతు భరోసా సంబరాలను పాల్గొన్న రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బంద్రు శోభారాణి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి ఎల్లంల సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీశైలం, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి పిడి నాగిరెడ్డి ఎడిఎం శాంతి నిర్మల ఎం ఏ ఓరమాదేవి ఎమ్మార్వో నాగ దివ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ జనేసిద్ధులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ అంబాల శ్రీనివాస్ గౌడ్, మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దడిగే పరశురాం, సుధాగాని రాజయ్య గౌడ్,పెద్ద బావి మాజీ ఉపసర్పంచి రాజు యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతు వేదిక అధ్యక్షులు ప్రజాప్రతిని తదితరులు పాల్గొన్నారు.

## మీర్పేటలో మొక్కలు నాటిన బీజేపీ నేతలు



**బాలాపూర్, జూన్ 25 (నిఘా న్యూస్):** పర్యావరణ రక్షణతో పాటు సమాజసేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి అన్నారు. జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి బలిదాన్ దివస్ ను పురస్కరించుకొని శక్తి కేంద్ర ఇన్చార్జ్, మాజీ కార్పొరేటర్ మద్ది సబితా రెడ్డి ఆధ్వర్యంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 20వ వార్డులో 156, 157 బూతుల ప్రాంతాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. మీర్పేట్ కార్పొరేషన్ 2 బిజెపి అధ్యక్షులు తులసి ముఖేష్ ముదిరాజ్, బీజేపీ నాయకులు కసిరెడ్డి వెంకట్ రెడ్డి, సూల ప్రభాకర్, కోడూరు సోమేశ్వర్, గాజుల మధు, సత్తయ్య, సుధాకర్, శ్రీనివాస్, మహాజన్ వేణుగోపాల్ రెడ్డి, హైందవి, అనిల్, ఏమినేంట్ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**మోత్కూర్, జూన్ 25 (నిఘా న్యూస్):** మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని(ఆరెగూడెం) ఇందిరానగర్ కాలనీలో బుషిపాక వినోద్(30) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళ వారం మృతి చెందారు.నిరుపేద కుటుంబానికి చెందిన వినోద్ కుటుంబానికి కోక బిక్షం రేణుక ఫౌండేషన్ చైర్మన్ బిక్షం రూ.5 వేలు, ఫౌండేషన్ సభ్యుడు అంకర్ల రమేష్ రూ.5 వేలు,పట్టణ కాంగ్రెస్ నాయకుడు మాజీ కౌన్సిలర్ బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి రూ.5 వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు.మృతుని భౌతికకాయం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి మృతుని కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్, కాంగ్రెస్ పార్టీ కాలనీ అధ్యక్షుడు గడ్డం సోమ నరసయ్య,జిట్ట మహేందర్,నరసింహ, మురళి,గడ్డం లక్ష్మయ్య, కందుకూరి నరసింహ, చిప్పలపల్లి రమేష్,గ్రామీణ బ్యాంకు ఉద్యోగి మందుల మహేష్, మహేందర్, నరేష్, స్వామి, సాయికుమార్, నవీన్,సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రగతి నగర్‌లో స్ట్రామ్ వాటర్ డ్రైన్ లను పునరుద్ధ రించాలి

**కార్పొరేటర్ బండారు శ్రీవాణికి కాలనీ ప్రతినిధుల విజ్ఞప్తి**

**రామంతపూర్, జూన్ 25 (నిఘా న్యూస్):** రామంతపూర్ డివిజన్ ప్రగతి నగర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, స్ట్రాం వాటర్ డ్రైన్ పైపుల పునరుద్ధరణ చేయాలని కోరుతూ ప్రగతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కార్పొరేటర్ బండారు శ్రీవాణికి వినతిపత్రం అందజేశారు. అధ్యక్షులు కృష్ణమూర్తి, సభ్యులు బుచ్చిరెడ్డి, ప్రవీణ్, జగదీశ్వర్ రెడ్డి, శివ, కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, స్ట్రామ్ వాటర్ డ్రెన్ పైపులను పునరుద్ధరించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. పెరిగిన జనాభా కనుగుణంగా డ్రైనేజీ, స్ట్రామ్ వాటర్ పైప్ లైన్లు చిన్నవిగా ఉన్నాయని వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్పందిస్తూ సమస్యను అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని, వెంటనే సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పడిగేమ్ నాగేష్, నాసు సతీష్, పరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చిలుకానగర్ అభివృద్ధికి నిధులు కేటాయించండి : బన్నాల



**చిలుకానగర్ద, జూన్25 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ముదిరాజ్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను తన కార్యాలయంలో కలిసి చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాల్సిందిగా కోరుతూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి వినతిపత్రం అందజేశారు. చిల్కానగర్ డివిజన్లోని యాదగిరి రేషన్ షాప్ వీధిలో స్ట్రాం వాటర్ డ్రైన్స్, సిసి రోడ్ల కోసం, సాయిరాం నగర్ కాలనీలో, శ్రీనగర్ కాలనీ, ధర్మపురి కాలనీ, రాఘవేందర్ నగర్ కాలనీలో స్ట్రాం వాటర్ డ్రైన్, సిసి రోడ్ల కోసం బీరప్ప గడ్డ లక్ష్మీ నరసింహ ఆలయం ఎదురుగా, లైబ్రరీ ఎదురుగా, రామాలయం వీధిలో పలు స్ట్రాం వాటర్ డ్రైన్ లకు, సిసి రోడ్లకు వెంటనే నిధులు కేటాయించాలని కోరారు. అదేవిధంగా విషాతాత్ ఎన్క్లేవ్ ,అజ్మత్ నగర్ నుండి మల్లికార్జున నగర్ వైపు దారిలో ఉన్న ఇరిగేషన్ నాలాపై కల్వర్టుకు నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది. జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ సానుకూలంగా స్పందిస్తూ అభివృద్ధి పనులకు వీలైనంత త్వరలో నిధులు కేటాయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**హబ్సిగూడ, జూన్ 25 (నిఘా న్యూస్):** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షుడు సంభు పాండు గుప్త ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ 12వ వార్షికోత్సవం సందర్భంగా హబ్సిగూడ డివిజన్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్న రక్తదానం గొప్పదని ఆయన అన్నారు. రక్తదానం చేయటం నిర్జీవమవుతున్న మనిషికి జీవాన్ని, జీవితాన్ని దానం చేసినట్లే అని రక్తదానం చేద్దాం మానవత్వాన్ని చాటుకుందామ ని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ ఇంద్రధనస్సును సద్వినియోగం చేసుకోండి

**జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. వెంకట రమణ**



**వికారాబాద్, జూన్ 25 (నిఘా న్యూస్):** జిల్లా పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాలలో మూడవ విడత మిషన్ ఇంద్రధనస్సు లో భాగంగా అనివార్య కారణాల వలన వ్యాధి నిరోధక టీకాలు తీసుకొని చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరుగుతుందని, చిన్నారుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ వెల్లడించారు. వికారాబాద్ మండల పరిధిలోని రామయ్య గూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని శివరాం నగర్ ప్రాంతంలో వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ సౌమ్య ఆధ్వర్యంలో ఆరోగ్య కార్యకర్తలు. ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ శివరాం నగర్ ప్రాంతాన్ని పర్యటించి వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడంతోనే, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని చిన్నారుల తల్లిదండ్రులకు గుర్తు చేశారు. అనంతరం వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడంతోపాటు, అనివార్య కారణాల వలన వ్యాధి నిరోధక టీకాలు వేయించుకొని 16 సంవత్సరాల లోపు చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. మూడో విడత మిషన్ ఇంద్రధనస్సు ఈనెల 23వ తేదీ నుండి ప్రారంభమైందని, ఈనెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని వివరించారు.

# బీఆర్ఎస్ పోరాటానికి దక్కిన ఫలితం




రైతు భరోసా నిధులు విడుదలతో హర్షం వ్యక్తం చేసిన బిఆర్ఎస్ నేతలు

మహేశ్వరం, జూన్ 25 (నిఘా న్యూస్): మహేశ్వరం మండల రైతులకు రైతు భరోసా నిధులు అందించాలన్న పోరాటానికి ఫలితం దక్కిందని టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్, మండల పిఎసిఎస్ చైర్మన్,వైస్ చైర్మన్ మంచే.పాండు యాదవ్, దేవరపల్లి వెంకటేశ్వర రెడ్డి అన్నారు. మహేశ్వరం మండల రైతులకు రైతుబంధు నిధులు కావడంతో మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా రెడ్డి ఆదేశానుసారం మహేశ్వరం మండల పిఏసిఎస్ చైర్మన్,వైస్ చైర్మన్ మంచే.పాండు యాదవ్, దేవరపల్లి వెంకటేశ్వర రెడ్డి నేతృత్వంలో బీఆర్ఎస్, రైతులతో కలిసి ఈ నెల 18వ తేదీన ఎమ్మార్వో ద్వారా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశామన్నారు. రైతులతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన పోరాట ఫలితంగా మహేశ్వరం మండల రైతు సోదరులకు రైతు భరోసా నిధులను జమ చేసిన ప్రభుత్వం. ఇది కేవలం ఎమ్మెల్యే పి.సబితా రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నైతిక విజయంగా భావిస్తున్నామన్నారు. రైతులు హర్ష వ్యక్తం చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎప్పటికప్పుడు రైతుబంధు నిధులు విడుదల చేసేవారు అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ,ఎమ్మెల్యే సబితా రెడ్డి సారధ్యంలోని నియోజకవర్గంలో రాష్ట్రంలో అన్ని రంగాలలో అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. భవిష్యత్తులో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందన్నారు. ప్రజల కష్టాలు తీరుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాలుష్య కారక కంపెనీలపై చర్యలకు వినతి

**జల్పల్లి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్**



**మహేశ్వరం, జూన్ 25(నిఘా న్యూస్):** బాలాపూర్ మండలంలోని జల్పల్లి, శ్రీరామ కాలనీలో అక్రమంగా నడుస్తున్న కాలుష్యకారక పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని జల్పల్లి టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామేద్ అన్నారు. బుధవారం ఆయన తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చీఫ్ ఇంజనీర్ ని కలిసి, సమస్యను వివరించారు. వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల్పల్లి మున్సిపాలిటీలో అనధికారికంగా నడుస్తున్న పలు పరిశ్రమలు పర్యావరణ కాలుష్యానికి కారణమవుతున్నాయని, స్థానిక ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని గత నెల నుంచి కమిషనర్ కి వివిధ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. పరిశ్రమలు నిబంధనలను ఉల్లంఘిస్తూ, కాలుష్య నియంత్రణ చర్యలను పాటించ కుండా కొనసాగుతున్నాయని,వీటిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరడం జరిగింది అన్నారు. అయినా ఇంతవరకు చర్యలు తీసుకోలేదు అన్నారు. అక్రమ పరిశ్రమలను నియంత్రించడంలో అధికారులు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. టీజీపిసిబి చీఫ్ ఇంజనీర్ ఈ ఫిర్యాదును సీరియస్‌గా పరిగణిస్తామని, త్వరలోనే తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన పరిశ్రమలపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. జల్పల్లి ప్రాంతంలో పర్యావరణాన్ని కాపాడటం, ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించడం తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

**రాష్ట్ర విద్యా శాఖ కమిటీ సభ్యురాలు జ్యోత్స్న రెడ్డి**



**మేడ్చల్, జూన్ 25 (నిఘా న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర విద్యాశాఖ కమిటీ సభ్యురాలు జ్యోత్స్న రెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలను బుధవారం రాష్ట్ర విద్యాశాఖ కమిటీ సభ్యురాలు జ్యోత్స్న రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతుల వారిగా విద్యార్థుల సంఖ్యను గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యలను స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతమునకు కృషి చేస్తుందని తెలిపారు. గతంలో సంఖ్య తక్కువగా ఉందని మూసివేసిన పాఠశాలలను మళ్లీ తెరిపించి మారుమూల గ్రామాల్లో సైతం నాణ్యమైన విద్యను అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరం కిష్టాపూర్ గురుకుల పాఠశాలను సందర్శించి గురుకుల పాఠశాలలోని సమస్యలను పాఠశాల ప్రిన్సిపాల్ లలితను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారి శంకరయ్య, ప్రధానోపాధ్యాయుడు రమేశ్ నాయుడు, గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలిత, తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ త్రిసభ్య కమిటీ సభ్యులు రెడ్డంగారి నవీన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మండల అధ్యక్షులు గోమారం రమణారెడ్డి, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాకేష్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, తొంట యాదయ్య, వేముల సత్యనారాయణ రెడ్డి, ప్రభు, రామదాసు, సుధాకర్, మహేశ్, రంజిత్ రెడ్డి, శంకర్, మండల విద్యా శాఖ సిబ్బంది మల్లేశం, శ్రీనివాస్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారైటీ డిప్లమా విద్యార్థుల ప్రతిభ



**ప్రొద్దుటూరు, జూన్ 25 (నిఘా న్యూస్):** ఏపీ ఎస్ బి టెట్ వారు ఏప్రిల్ 2025 లో నిర్వహించిన ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ ఫోర్త్ సెమిస్టర్ వారికి ఫలితాలలో ఎస్సారైటీ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఫస్ట్ ఇయర్ సివిల్ నందు ఎల్.వర్షిత 86.9,ఎస్. మహబూబ్69.5, ఈఈఈ నందు నవ్య 86.40, ఆర్. మాబు షరీఫ్ 81.3, కే. శివ గోవర్ధన్ రెడ్డి 79.30, మెకానికల్ లో టి.మునాఫ్ 74.3, ఈసిఈ నందు ఎస్.గులాబ్ జాన్ 94.73, ఎన్. యశస్విని 93.27, జీ. నాగ శ్వేత 89.82, సి.ఎం.ఇ నందు ఎస్.తనూజ 84 కె. భవ్య 81.00, జే. నిర్మల 79, సెకండ్ ఇయర్ ఫోర్త్ సెమిస్టర్ లో ఈఈఈ లో పి. మణికంఠ 83.10, టి ప్రశాంత్ కుమార్ 82, ఎస్ గన్న 80. ఈసీఈ నందు కే నందిని 94.50, కే వెంకటేశు 92.50, ఎన్ మహబూబ్ చాంద్ 91.0, సి. ఎం.ఈ నందు ఎస్ మానస 83, ఎస్ మోహన్ కృష్ణ 80, కే నబీనా చందు 77 శాత మార్కులు సాధించి కళాశాల మొదటి ద్వితీయ, తృతీయ స్థానాలు దక్కించుకున్నారని వివరించారు. ఈ సందర్భంగా ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి,కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ వెంకటేశ్వర రెడ్డి, హెచ్ఓడి లు బుధవారం అభినందించారు.

## శ్రీవాణి ట్రస్ట్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే బత్తుల

**కోదండ రామాలయ నిర్మాణానికి టీటీడీ సహకారం**



**రాజానగరం, జూన్ 25 (నిఘా న్యూస్):** రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం కోరుకొండ గ్రామంలో బిసి కాలనీ వద్ద నూత నంగా నిర్మించే కోదండరామాలయానికి తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ ద్వారా మంజూరు అయిన 4.66లక్షల రూపాయల చెక్కును సంబంధిత ఆలయానికి చెందిన కమిటీ సభ్యులకు అంద జేసిన రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ.

## రాజపేటలో రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం



**రాజాపేట, జూన్ 25 (నిఘా న్యూస్):** రాజపేట మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల అనుసారం రైతు భరోసా సంబరాలు పాలాభిషేకం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నమిలే మహేందర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినరైతు భరోసా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. రాజపేట మండలం కేంద్రంలో రైతు భరోసా రైతు వేదిక వద్ద సంబరాలు నిర్వహించడం ముఖ్యమంత్రి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది. సకాలంలో రైతు భరోసా రైతుల ఖాతాలలో వేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎఎంసి డైరెక్టర్, చిలివేరు బాలరాజు గౌడ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కిసాన్ కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు నమిలే కేదారి గౌడ్ ఏంసి డైరెక్టర్ రాజపేట మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దోళ్ల ప్రభాకర్, మెడిశెట్టి,సురేష్ ఐరన్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 29న భారీ రక్తదాన శిబిరం

**పోస్టర్‌ను ఆవిష్కరించిన మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఓవైసి**



**పహాడిషరీఫ్, జూన్ 25(నిఘా న్యూస్):** రక్తదాన శిభిరాలలో ఎక్కువ మంది యువకులు రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేయాలని హైదరాబాద్ ఎం పి మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసి అన్నారు, జల్ పల్లి మున్సిపాలిటి షాహిన్ నగర్ లో ఈ నేల 29 న టి ఎం జి ఫంక్షన్ హాల్ లో మజ్లిస్ ఏ ఉలమాయే హుఫాజ్ వా దానిశ్వరనే మిల్లత్, మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఏర్పాటు చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి రక్తదానం చేసి రక్తం అవసరం ఉన్న వారికీ రక్తం ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మజ్లిస్ పార్టీ మాజీ మండల ఉపాధ్యక్షుడు ఓమర్ బామ్, హఫీజ్ అబ్దుల్ హది, డా. ముస్తఫా అలీ సుఫియాని, బాబా భాయ్, జియా, రఫిక్, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు సబ్బులు కొబ్బరి నూనె పంపిణీ



**బాలాపూర్, జూన్25 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రభుత్వ ఆదేశాలతో పారిశుధ్య కార్మికులకు కమీషనర్ ఆర్ జ్ఞానేశ్వర్ 2025-26 సంవత్సరానికి సంబంధించిన కొబ్బరి నూనె, సబ్బులు, చెప్పులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఎస్ నాగేందర్ రెడ్డి, ఆర్ ఓ చంద్ర శేఖర్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ టి రమేష్, జూనియర్ అసిస్టెంట్ ఎం.నరసింహ, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ ఈ.రాము, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా మైనార్టీ ఎంప్లాయిస్ అధ్యక్షుడిగా అబ్దుల్ రెహమాన్



**పహాడీషరీఫ్, జూన్ 25(నిఘా న్యూస్):** తెలంగాణ ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా శాఖ నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ ఫరూక్ హుస్సేన్, డాక్టర్ సయ్యద్ అబ్దుల్ వహీద్ షా ఖా[ ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా నూతన జిల్లా శాఖ అధ్యక్షులుగా హబీబ్ అబ్దుల్ రెహమాన్, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ షబ్బీర్ లను తో పాటు 20 మంది జిల్లా కార్యవర్గ సభ్యులను ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ జిల్లాలో మైనార్టీ ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారానికి జిల్లా కార్యవర్గం ప్రధానంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిల్లాలో సంఘం బలోపేతానికి పాటుపడాలని వారు సూచించారు. తమను ఎంపిక చేసినందుకు జిల్లా శాఖ అధ్యక్షులు హబీబ్ అబ్దుల్ రెహమాన్, ఉపాక్షులు మహ్మద్ బిలాల్ అహ్మద్ రాష్ట్ర కార్యవర్గానికి ధన్యవాదాలు తెలిపారు.



## ఉప్పాగులో వీధి కుక్కల బెడద : డివైఎఫ్ఐ

**ప్రొద్దుటూరు, జూన్ 25 (నిఘా న్యూస్):** స్థానిక గోపవరం పంచాయతీలోని ఉప్పాగులో వీధి కుక్కల బెడద ఎక్కువైందని దీనివలన ప్రజలు తీవ్ర అసౌకర్యానికి భయభ్రాంతులకు గురవుతున్నారని, కావున వీటిని నియంత్రించి ప్రజలకు రక్షణ కల్పించాలని డివైఎఫ్ఐ ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మేరీ, కుమార్ విశ్వనాధ్ తెలిపారు. బుధవారం వారు ఈ విషయమై గోపవరం పంచాయతీ కార్యదర్శి రామకృష్ణకు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.

## నాగార్జున సాగర్‌ను సందర్శించిన ప్రముఖులు





**నాగార్జునసాగర్, జూన్25 (నిఘా న్యూస్):** అంతర్జాతీయ పర్యాటకేంద్రం నాగార్జున సాగర్ ను బుధవారం పలువురు ప్రముఖులు సందర్శించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి (సంఘటన మంత్రి) చంద్రశేఖర్ తివారి, బి జెపి నల్గొండ అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డితో కలసి బుద్ధవనం సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధుని పాదాల వద్ద వందనం సమర్పించిన అనంతరం బుద్ధచరిత వనం, మహాస్తూపం సందర్శించారు. మహాస్తూపం లోపల ధ్యాన మందిరంలో ధ్యానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధవనం ప్రశాంత వాతావరణంలో నిర్మించడం తనను ఎంతగానో ఆకట్టుకుంది అన్నారు. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి కుటుంబ సభ్యులతో బుద్ధవనం, నాగార్జునకొండ, నాగార్జునసాగర్ డ్యామ్ ను సందర్శించారు. ఉస్మానియా యూనివర్సిటీకి హిస్టరీ విభాగానికి చెందిన విద్యార్థులు ప్రొఫెసర్ లావణ్య ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ లోని నాగార్జునకొండ, బుద్ధవనాని సందర్శించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్, నాగార్జునకొండ,బుద్ధవనం చారిత్రక విశేషాలను వివరించారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం



**మేడిపల్లి జూన్ 25 (నిఘా న్యూస్):** పిఎమ్ఐ పనుల మరమ్మత్తుల కారణంగా 33/11 కె.వి. పి అండ్ టి కాలనీ ఎస్ ఎస్ నుండి వెలువడే 11 కె.వి పి అండ్ టి కాలనీ ఫీడర్ పరిధిలో గురువారం ఉదయం 10.00 గంటల నుండి ఒంటి గంట వరకు పి అండ్ టి కాలనీ, బుద్ధనగర్, వరంగల్ హైవే మొదలైన ప్రాంతాలపై అలాగే 33/11 కె.వి పి అండ్ టి కాలనీ ఎస్ ఎస్ నుండి వెలువడే 11 కె.వి బుద్ధనగర్ ఫీడర్ మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పి అండ్ టి కాలనీ, బుద్ధనగర్, మల్లిఖార్జుననగర్, అశోక్‌నగర్ మొదలైన ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం కలుగునని మేడిపల్లి సెక్షన్ ఏఈ హరినాథ్ సగ్గు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



హత్నూర, జూన్ 25 (నిఘా న్యూస్): గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన హత్నూర పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపిన ప్రకారం హత్నూర మండలం కాసాల గ్రామ శివారులోని ఇప్పల్ల కుంటలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం స్థానికులకు కన్పించడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. మృతుడికి సుమారు 25 నుండి 30 ఏండ్ల వయస్సు ఉంటుందని, ఒంటిపై గ్రే కలర్ జీన్స్ ప్యాంటు, కుడి చెయ్యికి వెండి కడియం ధరించి ఉన్నాడని తెలిపారు. మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. మృతిచెందన వ్యక్తి ఆచూకీ ఎవరైనా తెలిసినవారు హత్నూర పోలీస్ స్టేషన్ సెల్ నెంబర్ 8712661845 కు సమాచారం అందించాలని కోరారు.



అమావాస్య సందర్భంగా అంబర్ పేట తిరుమల నగర్ లోని శ్రీ వినాయక సహిత కాలభైరవ, సూర్య భగవానుడి దేవాలయంలో బుధవారం రాత్రి భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాలయ వ్యవస్థాపకుడు పుట్టి యువ ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు తిరుపతి గుప్తా, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

- అంబర్‌పేట, జూన్ 25(నిఘా న్యూస్):

# ఇల్లందులో సిపిఎం శిక్షణా తరగతులు ప్రారంభం



**ఇల్లందు, జూన్ 25 (నిఘా న్యూస్):** సమాజ గమనంలో విశిష్టమైన సిద్ధాంతం కలిగిన రాజకీయ పార్టీ సిపిఎం పార్టీ ఒకటేనని మార్క్సిజానికి అత్యున్నతమైన చరిత్ర ఉన్నదని భారతదేశాన్ని పట్టిపీడిస్తున్న మతోన్మాద మహమ్మారిని ఎదుర్కొనేది మార్క్సిజం సిద్ధాంతమేనని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ రమేష్ అన్నారు. సిపిఎం పార్టీ ఇల్లందు మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ఏలూరి లక్ష్మీనారాయణ భవన్ నందు ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ తరగతుల ప్రారంభ సూచికగా పార్టీ జెండాను పార్టీ సీనియర్ సభ్యులు కొమరం ముత్యాలు ఆవిష్కరించారు. రెండు రోజులు శిక్షణా తరగతులు భాగంగా మొదటి రోజు జరిగిన శిక్షణ తరగతుల్లో ప్రిన్సిపాల్ గా పార్టీ మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ వ్యవహరించారు. మొదటిరోజు జరిగిన శిక్షణ తరగతుల్లో పార్టీ విశిష్టత-జాతీయ మహాసభల తీర్మానాలు అనే అంశం పైన పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, ఆర్ఎస్ఎస్- మతోన్మాదం అనే అంశం పైన పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవికుమార్ ఉద్బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నయా ఫాసిజం వైఖరితో దేశంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి వైపు నడపకుండా ఫాస్సిజ విధానాలను అవలంబిస్తుందని ఆ విధానాలతోనే దేశ ప్రజల పైన మనువాద సంస్కృతితో మతోన్మాద దాడులు కొనసాగిస్తుందని దీనిని తిప్పి కొట్టగలగాలంటే మార్క్సిజానికి సాధ్యమని అన్నారు. వర్గ పోరాటాల ద్వారానే సమాజ మార్పు అనివార్యమని అటువంటి వారికి పోరాటాలను ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక రంగాలలో పోరాటాలు చేయడం ద్వారా సమాజ మార్పుకు కృషి చేయాలని అన్నారు. గజదారిక భౌతిక వాద సూత్రాలను ముందుకు తీసుకెళ్లేటువంటి భాగంలో మార్క్సిస్టు పార్టీ ఏర్పడిందని భౌతిక వాద సిద్ధాంతాన్ని ప్రజలందరికీ అర్థమయ్యే విధంగా తెలియజేసి ఈ సమాజంలో విప్లవం సాధించాలని వారు అన్నారు. విప్లవ సిద్ధాంతం కలిగిన ఏకైక సిద్ధాంతం చరిత్రలో మార్క్సిజం ఒకటే అని అటువంటి సిద్ధాంతం నేటి భారతదేశంలో ఉన్నటువంటి పరిస్థితుల్లో అత్యంత అవసరం ఏర్పడిందని అన్నారు. కార్మిక వర్గ నాయకత్వంలో విప్లవం సాధించడం కోసం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని అందులో భాగంగా రాజకీయ చైతన్యాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ తరగతుల్లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబీ, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్, కార్యదర్శివర్గ సభ్యులు తాళ్లూరు కృష్ణ, మన్నెం మోహన్ రావు,సుల్తానా, మాదారపు వెంకటేశ్వర్లు, ఆలేటి సంధ్య, ఖాదర్, వెంకటమ్మ, మరియా, కొడెంబోస్, తాండ్ర కాంతమ్మ, కదారి వెంకటమ్మ, మహమ్మద్, నాగరాజు, ఉమాదేవి, కమల, సుజాత, వీరభద్రం, సంతోష, హసీనా బేగం, కోటమ్మ, విజయ, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల విద్యకు ఎంవిఆర్ ట్రస్ట్ చేయూత

### ట్రస్ట్ చైర్మన్, ఉప్పల్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణిందర్



ఉప్పల్, జూన్ 25 (నిఘా న్యూస్): ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణీంద్ర ఉప్పల్‌లో నివసించే చిన్నారులు దక్ష, వర్ష లకు చారిటబుల్ ట్రస్ట్ తరఫున వారి చదువు అవసరం నిమిత్తం సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫణీంద్ర మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రజలకు ఉచిత విద్య, ఉచిత వైద్యం రెండు పథకాలు కనుక పెట్టినట్లయితే బాగుంటుందని పిల్లలకు అక్షరమే ఆయుధం అని అన్నారు. ప్రైవేట్ స్కూల్స్ దోపిడీ మరి దారుణంగా మారిందన్నారు. పుస్తకాల విషయంలో స్కూల్ యూనిఫామ్ విషయంలో డైరీలు ఇలా అన్నిటి మీద వసూలు చేస్తున్నారని, ఎనిమిదో తరగతి పిల్లలకు ఐఐటి పేరుమీద పుస్తకాల ఫీజులు వసూలు చేస్తున్నారని ఒక్కో స్కూలు ఒక్కోరకంగా పుస్తకాలు వితరణ చేస్తున్నారని ఆ పుస్తకాలు ప్రచురణ వాళ్లు సొంతంగా తయారు చేస్తున్నారని అవి ఎక్కడ దొరకవు, పేరెంట్స్ ని ఫీజుల రూపంలో పుస్తకాలు రూపైన దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకొని కనీసం ఫీజు నియంత్రణ పద్ధతి అవలంబించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శులు తీగ విఠల్ రావు ముదిరాజ్ , నాగరాజు గౌడ్ , కోశాధికారి దువ్వాళ రమేష్, బిజెపి నాయకులు అరకు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

### కేఎల్ఆర్‌ను కలిసిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదయ్య



**తుక్కుగూడ, జూన్ 25(నిఘా న్యూస్):** స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బ్రహ్మాండమైన విజయం సాధిస్తుందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సి. హెచ్. యాదయ్య అన్నారు. తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో మహేశ్వరం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డిని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కార్యక్రమం గొప్ప అవకాశం అని రైతులంతా ఆనందంగా ఉన్నారని అన్నారు. మహేశ్వరం మండలానికి రైతుబంధు విధులు విడుదల చేయడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి ,వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి , కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కేఎల్ఆర్ నాయకత్వంలో మహేశ్వరం నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అనేక సేవలు చేస్తూ బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తూ కేఎల్ఆర్ ట్రస్టుతో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందన్నారు. సేవకుడు మన కేఎల్ ఆర్ అని అన్నారు. మరి అదే విధంగా స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బ్రహ్మాండమైన విజయం సాధిస్తుందని అన్నారు, ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మాండంగా రైతులకు అందరికీ న్యాయం జరిగిందని అన్నారు.

# గురుకుల విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే నెహ్రూ



**జగ్గంపేట, జూన్ 25 (నిఘా న్యూస్):** స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భూపతి పాలెం గురుకుల పాఠశాలలో చదువుకునే విద్యార్థులు జగ్గంపేట మండలంమల్లిసాల గ్రామానికి చెందిన పి తేజశ్రీ నాగుకి ఒంగోలు ట్రిబుల్ ఐటీ క్యాంపస్ , గోకవరం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎం బాల రాజేష్ కి ఒంగోలు ట్రిబుల్ ఐటీ క్యాంపస్, గోకవరం మండలం మల్లవరం గ్రామానికి చెందిన పి మనోహర్ శ్రీకాకుళం ట్రిబుల్ ఐటీ క్యాంపస్ సీట్లు సాధించారు. వారందరినీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. అదేవిధంగా భూపతిపాలెం స్కూల్ నుండి ఐదుగురు విద్యార్థులకు ప్రతిభా అవార్డు గెలుచుకోవడం జరిగిందని వీరందరికీ 20 వేల రూపాయలు చొప్పున లక్ష రూపాయలు ప్రభుత్వం అందించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూలుకు కావలసిన అన్ని సౌకర్యాలు సమకూరుస్తూ ఈ విద్యా సంవత్సరంలో అనేకసార్లు భూపతిపాలెం స్కూల్ కి వెళ్లి విద్యార్థుల యోగక్షేమాలు, వసతి, వారి చదువులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందని నూటికి నూరు శాతం ఉత్తీర్ణతతో మంచి ఫలితాలను సాధించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, భూపతిపాలెం స్కూల్ చైర్మన్ గల్లా రామచంద్రరావు రేఖ బుల్లి రాజు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



అంబర్‌పేట ప్రేమ్ నగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు జిల్లా రవీందర్, ప్రధాన కార్యదర్శి కూన అంజయ్య, కోశాధికారి ఆకుల రమేష్, అడ్మినిస్ట్రేషన్ ఉపాధ్యక్షుడు తిరుపతి గుప్తా, జిల్లా హరిబాబు,శరణయ్య నేతి శ్రీనివాస్,ఆకుల రాజు, జిల్లా శ్రీనివాస్, వెంకటేష్, సభ్యులు పాల్గొన్నారు.

- అంబర్‌పేట, జూన్ 25(నిఘా న్యూస్):

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి

### ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 25(నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలోని అబ్దుల్లాపూర్ మెట్‌లో సిసి రోడ్డు, మైనార్టీ భవనం, కవాడిపల్లిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్డుతో పాటు బండరావిరాల, చిన్న రావిరాల, బాటాసింగారం, ఇనాంగూడ, లష్కర్ గూడ గ్రామాలలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే మల్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మండల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామని అన్నారు. ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తూ మా ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి , వైస్ చైర్మన్ భాస్కరాచారి, మాజీ జడ్పిటిసి బింగి దేవ దాసు గౌడ్, మాజి వైస్ ఎంపీపీ కొలన్ శ్రీధర్ రెడ్డి, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్ లు, మాజి ప్రజా ప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల జారీపై ఎమ్మెల్యే సమీక్ష



**అంబర్‌పేట, జూన్ 25(నిఘా న్యూస్):** రేషన్ కార్డ్ సమస్యలపై అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పౌరసరఫరాల శాఖ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గోల్నాకలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో అంబర్ పేట సర్కిల్ అసిస్టెంట్ రేషనింగ్ ఆఫీసర్ దీప్తి, అధికారులు పాల్గొన్నారు. కొత్త రేషన్ కార్డుల జారీలో ప్రజలు ఎమ్మెల్యే సమీక్షించారు. పేద ప్రజలందరికీ రేషన్ కార్డులు జారీ చేయాలని ఆయన సూచించారు.

## చెత్తను బహిరంగ ప్రాంతాలు రోడ్లపై వేయవద్దు



**అంబర్‌పేట, జూన్ 25 (నిఘా న్యూస్):** అంబర్ పేట డివిజన్ చెన్నారెడ్డి నగర్ లో పారిశుద్ధ పనులను డివిజన్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులతో పరిసరాలను ఆయన శుభ్రం చేయించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ చెత్తని సేకరించే బండిలోనే తడి చెత్తని పొడి చెత్తని వేర్వేరుగా వేయాలని సూచించారు. బహిరంగ ప్రాంతాలు, రోడ్ల పైన చెప్తా వేయడం వల్ల మలేరియా,డెంగ్యూ లాంటి వ్యాధులు ప్రబలుతాయని పేర్కొన్నారు. ప్రజలు వారి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు చెత్తని రోడ్ల పైన వేయవద్దని కార్పొరేటర్ సూచించారు. పారిశుద్ధ కార్మికులు కూడా ఎప్పటికప్పుడు బస్తీలలో చెత్తను శుభ్రం చేస్తూ పారిశుధ్య సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆమనూరి సతీష్, సలీం,రాము,సిబ్బంది పాషా పాల్గొన్నారు.



జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ బుధవారం సందర్శించారు. పోలీస్ స్టేషన్ లోని పలు రికార్డులను సీసీ కెమెరాల లను పరిశీలించి తగు సలహాలను సూచనలను చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను తిరిగి పర్యవేక్షించారు. వారి వెంట వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య సీఐ జానకి రామ్ రెడ్డి ఎస్సై దూలం పవన్ కుమార్ లింగారెడ్డి పోలీస్ సిబ్బంది ఉన్నారు.

- పాలకుర్తి, జూన్ 25 (నిఘా న్యూస్):

## సోమేశ్వర ఆలయంలో వరంగల్ సీపీ పూజలు



పాలకుర్తి, జూన్ 25 (నిఘా న్యూస్): జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో బుధవారం వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.సీపీ సన్ ప్రీత్ సింగ్‌ను ఆలయ అర్చకులు అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించి ప్రసాదం అందజేశారు. సీపీ వెంట జనగాం వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి ఎస్సై దూలం పవన్ కుమార్ ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య ఆలయ అర్చకులు దేవగిరి లక్ష్మన్న డివిఆర్ శర్మ దేవగిరి అనిల్ కుమార్ మత్తగజం నాగరాజు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి



వలిగొండ, జూన్ 25 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో పని చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు దేగల అంజయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రములో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ పటిష్టం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో జెడ్పి చైర్మన్లు జడ్పీటీసీలు మున్సిపల్ ఛైర్మెన్లు కౌన్సిలర్లు ఎంపీపీ ఎంపీటీసీ సర్పంచలు వార్డ్ సభ్యులు అత్యధికంగా గెలుపుంచుకునేనందుకు ప్రతి కార్యకర్త నాయకులు సమన్వయంతో పనిచేయాలి అన్నారు.

## పట్టణంలో ఫాగింగ్ నిర్వహించాలి



ప్రొద్దుటూరు, జూన్ 25 (నిఘా న్యూస్): మున్సిపాలిటీ పరిధిలోని 14, 22, 33, 34, వార్డులలో దోమలు నివారణకు కాలువలో ఆయిల్ బాల్స్ లు, స్ప్రేయింగ్, వార్డులలో దోమ నివారణకు ఫాగింగ్ ఏర్పాటు చేయాలని బుధవారం శానిటేషన్, పందులు, కుక్కల, సమస్యలను పరిష్కరించాలని, పట్టణంలో గ్యాంగ్ వర్క్ లు ఏర్పాటు చేసి పారిశుద్ధ సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ తో కౌన్సిలర్లు జిలాన్, మహమ్మద్ గౌస్, నాయకులు చింతకుంట కుతుబుద్దీన్, పోసా భాస్కర్ కలిసి చర్చించారు.

## అగస్త్యేశ్వర స్వామికి భస్మార్చన



ప్రొద్దుటూరు, జూన్ 25 (నిఘా న్యూస్): పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయంలో బుధవారం అమావాస్య సందర్భంగా స్వామివారికి ప్రదోష కాల సమయంలో పంచామృత నానావిధ సుగంధ ద్రవ్య రుద్రాభిషేక సహితంగా స్వామివారికి సహస్రనామ భస్మార్చన భస్మ హారతి అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తాదులు స్వామి అమ్మవార్లని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ సహాయ కమీషనరు జే.వెంకట సుబ్బయ్య, అర్చక స్వాములు పాల్గొన్నారు.

## అంబర్ పేటలో పోలీసుల కార్డన్ సెర్చ్

### డాక్యుమెంట్లు లేని పలు వాహనాలు స్వాధీనం



అంబర్‌పేట, జూన్ 25 (నిఘాన్యూస్): అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నపూర్ణ నగర్, లాల్ బాగ్, వీరన్న గుట్ట, జేఎన్ఎన్ యు ఆర్ ఎమ్ క్వాటర్స్ తదితర ప్రాంతాల్లో పోలీసులు బుధవారం సాయంత్రం కార్టన్ సెర్చ్ ను నిర్వహించారు. ఈస్ట్ జోన్ డిసిపి బాలస్వామి, అడిషనల్ డీసీపీ నరసయ్యల పర్యవేక్షణలో కాచిగూడ ఏసిపి హరీష్ కుమార్, అంబర్‌పేట ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, జోన్ పరిధిలోనివివిధ పోలీస్ స్టేషన్ లా ఇన్స్పెక్టర్లు ఎస్సైలు సిబ్బంది కార్టన్ సెర్చ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీపీ, అడిషనల్ డీసీపీలు స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రాత్రుళ్లు వీరన్న గుట్ట క్వార్టర్స్ పరిసరాల్లో కొందరు గంజాయి, మద్యం సేవించి న్యూసెన్స్ సృష్టిస్తున్నారని స్థానిక మహిళలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని వారు పోలీసులను కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని డిసిపి ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. డాక్యుమెంట్లు లేని పలు వాహనాలను, గ్యాస్ సిలిండర్లను అక్రమమద్యాన్ని, పోలీసులు స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.


# సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

### సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



సికింద్రాబాద్, జూన్ 25 (నిఘా న్యూస్): మోండా డివిజన్ లోని బండిమెట్, సెకండ్ బజార్,మారుతి వీధి, సజన్ లాల్ స్ట్రీట్ తదితర ప్రాంతాల్లో వివిధ శాఖల అధికారులతో కలిసి సనత్ నగర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ పాదయాత్రగా తిరిగి పర్యటించారు. స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పలు ప్రాంతాలలో మంజూరైన అభివృద్ధి పనులను కొనసాగించాలని కోరారు. అలాగే బీసీ రిజర్వేషన్ 42శాతం కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని,అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదమే కాదు దానిని చట్టబద్దం చేయాలని అవసరం ఐతే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని చెప్పుకొచ్చారు. అలాగే మరికొన్ని ప్రాంతాలలో రోడ్ల నిర్మాణం, మరమ్మతులు చేపట్టాలని స్థానిక ప్రజలు ఎమ్మెల్యేను కోరగా, వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మాట్లాడుతూ బోనాల ఉత్సవాలను దృష్టిలో పెట్టుకొని వివిధ సమస్యలు పరిష్కరించే లక్ష్యంతో పర్యటించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, డీసీ, డాకు నాయక్, ఈ ఈ సుబ్రహ్మణ్యం, వాటర్ వర్క్స్ జిఎం వినోద్, డిజియం ఆశిష్, ఎలెక్ట్రికల్ ఏడిఈ దుర్గాప్రసాద్, ఆకుల హరికృష్ణ, తలసాని స్కైలాబ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ శిశుమందిర్ ను సందర్శించిన స్వశోధన్ ట్రస్ట్ సభ్యులు




కరీంనగర్, జూన్ 25 (నిఘా న్యూస్): కరీంనగర్‌లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ హై స్కూల్‌ను బుధవారం స్వశోధన్ ట్రస్ట్ సభ్యులు సందర్శించారు. పాఠశాలలో కొనసాగుతున్న విద్యా కార్యక్రమాలు, విద్యార్థుల ప్రగతి, బోధన పద్ధతులను సమీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. సుమారు వెయ్యి మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలలో ప్రశాంతమైన వాతావరణంలో నాణ్యమైన విద్యను అందిస్తున్నందుకు వారు పాఠశాల నిర్వహణను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాజమౌళి మాట్లాడుతూ ట్రస్ట్ సభ్యులు పాఠశాలలో డిజిటల్ విద్యను మరింత బలోపేతం చేసేందుకు 28 డిజిటల్ బోర్డులు, 30 కంప్యూటర్లను అందజేయాలని నిర్ణయించుకున్నారు. పాఠశాల విద్యార్థులు విద్యా రంగంలో మరిన్ని ఆధునిక సాంకేతిక సౌకర్యాలను పొందగలరని, దాంతోపాటు డిజిటల్ లెర్నింగ్ పట్ల అవగాహన పెంపొందుతుందని ట్రస్ట్ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మహోన్నత సహకారానికి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఏవిద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం ఇలాంటి సహకారాలు భవిష్యత్తులోనూ కొనసాగుతాయని, విద్యార్థుల విజయాలు సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పాఠశాల ప్రిన్సిపాల్ రాజమౌళి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, తణుకు మహేష్, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి,ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, గోలి పూర్ణచందర్, కొత్తూరి ముకుందం, గట్టు రాం ప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకులాదేవి తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా విశ్వకర్మ యువ యాత్ర



హైదరాబాద్, జూన్ 25 (నిఘా న్యూస్): విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో విశ్వకర్మ యువయాత్ర పేరుతో హైదరాబాద్ ట్యాంక్ బండ్ ,శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహం దగ్గర నుండి శ్రీశైలం ఆలయం వరకు జరిగిన ర్యాలీ విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, తెలంగాణ రాష్ట్ర మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి, హైదరాబాద్ క్రైమ్ బ్రాంచ్ ఏసిపి కే ఎమ్ కిరణ్ కుమార్, అఖిలభారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాధం, శంకరాచారి, కార్పొరేటర్ రవి చారి, గణేష్ చారి,సొంకోజు కృష్ణ చారి, ముతోజు మధుచారి ఇతర విశ్వకర్మ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం పటాన్‌చెరు నియోజకవర్గ అధ్యక్షులు కంజర్ల కృష్ణమూర్తి చారి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ విశ్వకర్మ యువ యాత్ర బైక్ ర్యాలీ విజయవంతంగా జరిగిందని, హైదరాబాద్ నుండి శ్రీశైలం వరకు ఉన్న ప్రముఖ విశ్వకర్మ ఆలయాలను దర్శించుకుంటూ విశ్వకర్మ బంధువులను కలుస్తూ ర్యాలీ సాగిందని, విశ్వకర్మ ల సమస్యలను పరిష్కరించాలని, వారికి రాజకీయ ప్రాతినిధ్యం అవకాశాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ యువజన విభాగం అధ్యక్షులు కూరెళ్ళ శివరాం, ప్రధాన కార్యదర్శి సొల్లేటి ప్రభాకర్ చారి కార్య నిర్వహణ సభ్యులు వడ్ల కమలాకర్ చారి, ఆమంచ శివ ఆచారి, మునిగంటి త్రినాధ్ చారి, వంగోజు తేజా ఆచార్య, పోలోజు కార్తిక్ చారి, ఎంకోజు నరేష్ చారి, మారోజు నవీన్ చారి, ఆసం సాయికుమార్, లోకేష్ చారి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, నవీన్ చారి, హరి చారి, నరేష్ చారి, కార్తీక్ చారి, ప్రభాకర్ చారి, తేజ చారి, సదానందం చారి, మోనా చారి, లింగా చారి రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో విశ్వకర్మ సోదరులు సోదరీమణులు పాల్గొన్నారు.

## భీమలింగం కాలువ పనులు పూర్తి చేయాలని బిజెపి ధర్నా



వలిగొండ, జూన్ 25 (నిఘా న్యూస్): వలిగొండ భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో మూసి భీమ లింగం కాల్వ కల్వర్టు పనుల కోసం సుంకిశాల, వలిగొండ గ్రామాల మధ్యన తవ్వకాలు జరిపి ఇంతవరకు పనులు పూర్తి చేయక, కాల్వ కింద ఆయకట్టు రైతులకు నీటిని విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న అధికారుల తీరు పట్ల మండల శాఖ తరపున రైతులు, భారతీయ జనతా పార్టీ నాయకులు సంయుక్తంగా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం, ఈ అధికారులు కలిసి రైతులను మోసం చేస్తూ, రైతులు వేసుకున్న విత్తనాలు, నార్లు ఎండిపోతు రెండు కార్తులు వెళ్లిన ఇంతవరకు రైతు పంట వేసుకోకుండా, నీటిని విడుదల చేయకపోవడం చాలా దారుణం అని, స్థానిక ఎమ్మెల్యే కనీసం స్పందించకపోవడం సిగ్గుచేటని తీవ్రంగా విమర్శించారు. అధికారులతో మాట్లాడినప్పుడు వారు ఈ నెల 30వ తారీకు వరకు గడువు ఇవ్వడం జరిగిందని, గడువు లోపట పనులు పూర్తి చేసి నీటిని విడుదల చేయని యెడల జిల్లా నీటిపారుదల కార్యాలయాన్ని రైతుల పక్షాన భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు సి.ఎన్.రెడ్డి, ఏలే చంద్రశేఖర్, బంగారపు లింగస్వామి, బిజెపి జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి, ఎలిమినేటి వెంకటేశం, రాచకొండ కృష్ణ, ఆనంద్, పుల్లయ్య, శ్రీనివాస్, రాములు, నరసింహ, మాజీ ఉప సర్పంచ్ మైసొల్ల మైసళ్ళ మైసొల్ల మత్స్యగిరి,వలిగొండ మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి గౌడ్, ఉపాధ్యక్షులు దయాకర్, నాగరాజు, కార్యదర్శి వెంకటేశం, పద్మా రెడ్డి, రామచంద్రం, రంజిత్ రెడ్డి, మహేష్, నరేందర్ రెడ్డి, అమర్, మచ్చ గిరి, వెంకటేశం, మహేష్, స్వామి, కృష్ణ, బిక్షం, జనార్దన్ రెడ్డి, వెంకటేశం, జంగయ్య, ఐల్ రెడ్డి తదితర గ్రామాల రైతులు, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత



వలిగొండ, జూన్ 25 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సౌజన్యంతో వలిగొండ మండల పరిధిలోని గుర్నాథ్ పల్లి గ్రామానికి చెందిన భాగ్యమ్మకు 24 వేలు గోపరాజుపల్లి గ్రామానికి చెందిన తోంట పుష్పమ్మకు19 వేలు అరూర్ గ్రామానికి చెందిన బి. శ్రీశైలంకు 60 వేలు రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బుధవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో చెరుకు శివయ్య గౌడ్,బత్తిని సహదేవ్ గౌడ్,పులిపలుపుల రాములు,చిలుగూరిసత్తిరెడ్డి, సలిగంజి బిక్షపతి, గుర్నాథ్ పల్లి భాస్కర్,బంధారపు నరసింహ, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా తో రైతుల ముఖాల్లో ఆనందం

### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని



శామీర్ పేట/కలెక్టరేట్, జూన్ 25 (నిఘా న్యూస్): రైతు భరోసాతో రైతుల ఖాతాల్లోకి నిధులు అందించి రైతుల ముఖాల్లో సంతోషాన్ని చూస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి అన్నారు. బుధవారం వరకు రైతు భరోసా పథకం ద్వారా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో 24978 మంది రైతుల ఖాతాల్లో 23.49 కోట్లు జమ అయిన సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ రైతుల ముఖాల్లో సంతోషం కోసం రాష్ట్ర ప్రభుత్వం యాసంగి సీజన్ కంటె ముందుగానే రైతుల ఖాతల్లో నిధులు జమ చేయడం రైతుల మంచి భవిష్యత్తుకు మచ్చు తునక అన్నారు. విడతల వారిగా రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు పడతాయని, వ్యవసాయానికి పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని అన్నారు. వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వము రైతు భరోసా నిధులు అందించడంపై అన్నదాతలు హర్షం వ్యక్తం చేశారు.


## ఎమ్మెల్యే పద్మారావును ఆహ్వానించిన బోనాల ఉత్సవ కమిటీ



సికింద్రాబాద్ జూన్ 25 (నిఘా న్యూస్) నగరంలోని వివిధ ప్రాంతాల్లో జరిగే ఆషాడ మాస బోనాల వేడుకల్లో పాల్గొనాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు పద్మారావు గౌడ్ ను ప్రభుత్వ దేవాదాయ శాఖ అధికారులు ఆహ్వానించారు. ఈ మేరకు దేవాదాయ శాఖకు చెందిన అధికారి రాజేష్ తో పాటు అధికారుల బృందం పద్మారావు గౌడ్ ను మోండా మార్కెట్ లోని ఆయన నివాసంలో కలసి గోల్కొండ, ఉజ్జయిని మహంకాళి, బాల్కంపేట్ బోనాలు వేడుకల ఆహ్వాన పత్రికలను పద్మారావు గౌడ్ కు అందించారు.అనంతరం ఎమ్మెల్యే పద్మారావు మాట్లాడుతూ ప్రతి ఏటా జరిగే బోనాల పండుగ అమ్మవారి ఉత్సవాలకు తాను తప్పక హాజరుతానని చెప్తూ ఉత్సవాల్లో భద్రత తో పాటు ఆలయ పరిసరాల్లో ఏర్పాట్లు శుభ్రతకు సంబంధించిన విషయాలపై సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త వహించాలని వివిధ శాఖల అధికారులను కోరారు.

## దేశ చరిత్రలో ఎమర్జెన్సీ ఒక చీకటి యుగం

### ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి



రంపచోడవరం, జూన్ 25 (నిఘా న్యూస్): 1975 జూన్ 25 బ్లాక్ డే అని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి అన్నారు. 1975జూన్ 25న అప్పట్లో దేశ ప్రధానిగా ఉన్న ఇందిరా గాంధీ అత్యవసర పరిస్థితి విధించినప్పుడు ప్రజాస్వామ్య వాదుల్ని అత్యంత క్రూరంగా వేధించారని గుర్తు చేసుకున్నారు. ఇలాంటి అకృత్యాల వల్ల దేశ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ప్రమాదంలో పడతాయని బుధవారం రంపచోడవరం మండలం చెరువూరు గ్రామం, మారేడుమిల్లి మండలం ధారవాడ, గ్రామాలలో ఆయన పర్యటించి ఎమర్జెన్సీ బ్లాక్ డే నిరసన కార్యక్రమం నిర్వహించారు. మన దేశంలో రాజ్యాంగమే అత్యుత్తమని ప్రజాస్వామ్య విలువలున్న ఈ దేశంలో జూన్ 25ని ఎప్పటికీ మర్చిపోలేమని, అది దేశ చరిత్రలో ఒక చీకటి యుగం అని భారతీయ జనతా పార్టీ నాయకులు కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు) అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కుండ్ల కృష్ణ రెడ్డి, సారపు ప్రతాప్ దొర, కాకూరి జయలక్ష్మి, కురసం వెంకన్న, సొల్ల విశ్వ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దీక్ష ప్రచార సమితి అమావాస్య అన్నదానం



ముషీరాబాద్, జూన్ 25 (నిఘా న్యూస్): గత ముప్పై రెండు ఏళ్ళుగా,అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి, గాంధీనగర్ వారి ఆధ్వర్యంలో ప్రతి అమావాస్య రోజున నిర్వహిస్తూ వస్తున్న అన్నదాన కార్యక్రమం బుధవారం గాంధీనగర్ డివిజన్ లోని మాధవరావు లేన్,పంచముఖి జనరల్ స్టోర్స్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్ కుమార్ పాల్గొని అమావాస్య అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి సేవారత్న బ్రహ్మశ్రీ రాజు దేశ్పాండే,జాతీయ ప్రచార అధ్యక్షులు ప్రేమ్ గాంధీ ,జాతీయ సలహాదారులు కేశవ్ గురు స్వామి పాల్గొని అన్నప్రసాద వితరణ చేశారు.కార్యక్రమ నిర్వహణలో అయ్యప్ప దీక్ష ప్రచార సమితి భాగ్యనగర్ కమిటీ అధ్యక్షులు సోమిషెట్టి శ్రీనివాస్,శోభన్ బాబు,ఎం.శ్రీధర్ రావు,భూపతి,శ్రీనివాసులు బీజేపీ డివిజన్ అధ్యక్షుడు నవీన్ కుమార్, శ్రీకాంత్, ఆనంద్ రావు,అరుణ్ కుమార్, నీరజ్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మంగళవారం కలిసిన రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పిఎస్కే మస్తాన్ షరీఫ్. ఐదుసార్లు మండల పార్టీ అధ్యక్షుడిగా మూడుసార్లు బెల్లంకొండ గ్రామ సర్పంచ్ గా, రెండుసార్లు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులుగా పనిచేశాము. ప్రస్తుతం రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నాను. పార్టీలో తగిన గుర్తింపు ఇవ్వండి అనే విజ్ఞప్తి చేశారు.

– బెల్లంకొండ, జూన్ 25 (నిఘా న్యూస్):

## శ్రీ పోచమ్మ దేవాలయంలో అమావాస్య అన్నదానం

**రాజేంద్రనగర్, జూన్ 25(నిఘా న్యూస్):** ప్రతి అమావాస్య రోజున శ్రీ పోచమ్మ దేవాలయం వద్ద అన్నదానం కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని మైలార్దేవపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు. ప్రతి మాసంలో వచ్చే అమావాస్య రోజున మైలార్దేవపల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ లోని జైపోచమ్మ తల్లి ఉమ్మడి దేవాలయం వద్ద 19నెలలుగా దాతల




సహకారంతో అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైలార్దేవపల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ మాజీ కౌన్సిలర్,బస్తి పెద్దలు కిష్టప్ప లక్ష్మణ్ వెంకటేష్ ఆవుల కృష్ణ శంకర్ మల్లేష్ శేఖర్ నోముల శ్యామ్ యాదవ్ శ్రీశైలం ఉదయ్ కుమార్ రఘు నరేష్ లింగం సురేష్ అశోక్ భాగ్యమ్మ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ రాష్ట్ర కన్వీనర్‌గా శివ





**రాజేంద్రనగర్, జూన్ 25(నిఘా న్యూస్):** విశ్వకర్మ యువత తరపున, వివిశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ తెలంగాణ రాష్ట్ర పొలిటికల్ వింగ్ కన్వీనర్ గా ఆమంచ శివ నియమితులయ్యారు. ఈ సందర్భంగా శ్రీశైలంలో నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ విశ్వకర్మ యువ యాత్ర, పేరుతో హైదరాబాద్ నుండి శ్రీశైలం వరకు బైక్ యాత్రను నిర్వహించడం జరిగిందన్నారు. విశ్వకర్మ జాతికి ఐక్యత, పరస్పర స్నేహం, సామాజిక అవగాహన కలిగించాలనే సంకల్పంతో ఈ యాత్ర నిర్వహించడం జరిగిందని ఆమంచ శివ తెలిపారు. విశ్వకర్మ సమస్యలను ప్రభుత్వ స్థాయికి తీసుకెళ్లడం, ప్రభుత్వ పథకాలను విశ్వకర్మ సమాజానికి తెలియజేయడం, విశ్వకర్మ యువతలో నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం, ఉద్యోగావకాశాలు ప్రభుత్వ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తా అన్నారు. తనకు విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ తెలంగాణ రాష్ట్ర పొలిటికల్ వింగ్ కన్వీనర్ గా పదవి బాధ్యత వచ్చేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు.

## విద్యుత్ షాక్ తో తండ్రి కొడుకులు మృతి

### తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న భార్య ఎర్రమ్మ





ఇల్లందు, జూన్ 25 (నిఘా న్యూస్): ఇల్లందు మండలం మర్రిగూడెం పంచాయతీ ఎల్లాపురం గ్రామానికి చెందిన ఎర్రమ్మ తెల్లవారుజామున బట్టలు ఆరవేసే దండం ముట్టుకోవడంతో అప్పటికే దానికి ఒక దగ్గర తెగివున్న విద్యుత్ సర్వీసు వైరు తగిలి విద్యుత్ సరఫరా అవుతుండడంతో ఆమెకు విద్యుత్ షాక్ తగిలింది. ఆమెను కాపాడేందుకు భర్త ఏనుగు నరసయ్య(55) పట్టుకోవడంతో అతనికి కూడా విద్యుత్ షాక్ తగలడంతో వీరి కేకలు విన్న చిన్న కుమారుడు ప్రవీణ్(30) వారిని కాపాడే ప్రయత్నం చేయడంతో తండ్రి కొడుకులు విద్యుత్ ఘాతంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. వ్యవసాయమే వీరి కుటుంబానికి జీవనాధారం కాగా ప్రవీణ్ కి వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. తీవ్రంగా గాయపడిన నరసయ్య భార్య ఎర్రమ్మ (50)ను మెరుగైన చికిత్సకి ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు అనంతరం ఖమ్మం తరలించారు. విషయం తెలుసుకున్న కొమరారం ఎస్సై నాగుల్ మీరా ఘటన స్థలాన్ని పరిశీలించి విచారణ ప్రారంభించారు.

# మెడికల్ కళాశాలను తనిఖీ చేసిన షా నవాజ్ ఖాసిం




### విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

**సంగారెడ్డి, జూన్ 25 (నిఘా న్యూస్):** జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని రాష్ట్ర డ్రగ్ కంట్రోల్ అడ్మిన్ డీజీ అండ్ ప్రొహిబిషన్, ఎక్సయిజ్ శాఖ డైరెక్టర్ షా నవాజ్ ఖాసిం పేర్కొన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా హాస్పిటల్, మెడికల్ కళాశాలను సందర్శించిన డ్రగ్ కంట్రోల్ అడ్మిన్ డీజీ అండ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ షా నవాజ్ ఖాసిం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మెడికల్ విద్యార్థులకు ఉండవలసిన కనీస వసతులు క్లాస్ రూమ్స్, మెడికల్ ల్యాబ్స్, విద్యార్థుల హాస్టల్ రూమ్, తదితర వసతులను ఆయన తనిఖీ చేశారు. ఆనంతరం విద్యార్థులతో మాట్లాడాతూ విద్యార్థుల భోజన వసతులు నాణ్యతను, క్లాస్ భోదించే విధానం గురించి అడిగి తెలుకున్నారు. మెడికల్ విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలను కల్పించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలన్నారు. నాన్యత విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. యువత మాదక ద్రవ్యాల భారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, జిల్లా పోలీసుశాఖ కో-ఆర్డినేషన్‌తో విద్యార్థులల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. అనంతరం జిల్లా హాస్పిటల్ ను సందర్శించి, హాస్పిటల్ పరిసరాల పరిశుభ్రతను, పురుషుల, మహిళల వర్డ్స్ పరిశుభ్రత, ఐ.సి.యు లో ఉండవలసిన అత్యవసర సదుపాయాలను పరిశీలించారు. అదేవిధంగా రోగులకు అందించే ఆహారం తయారీ నాణ్యతను ఆయన తనిఖీ చేశారు. కార్పొరేట్ హాస్పిటల్లకు ధీటుగా మెరుగైన వైద్య సేవలను అందించాలని హాస్పిటల్ యాజమాన్యానికీ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మెడికల్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ మాధురి, సూపరింటెంట్ అనిల్ కుమార్, సంగారెడ్డి డియస్పీ సత్యయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రౌన్ ఫంక్షన్ హాల్ తాళాలు పగలగొట్టిన యజమాని



### పోలీసులకు ఫిర్యాదు చేసిన జిహెచ్ఎంసి అధికారులు

**అంబర్‌పేట, జూన్ 25(నిఘా న్యూస్):** ఆస్తి పన్ను కట్టలేదని జిహెచ్ఎంసి అధికారులు సీజ్ చేసిన అంబర్ పేటలోని క్రౌన్ ఫంక్షన్ హాల్ కు సంబంధించిన తాళాన్ని యజమాని దౌర్జన్యంగా తిరిగి ప్రారంభించుకున్నాడు. జీహెచ్ఎంసీ వేసిన తాళాన్ని పగలగొట్టడంతో అధికారులు అంబర్ పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. అంబర్ పేట ప్రధాన రహదారిలో ముత్యాలమ్మ దేవాలయం పక్కన ఉన్న క్రౌన్ ఫంక్షన్ హాల్ కు సంబంధించి జిహెచ్ ఎంసికి యాజమాన్యం రూ.30లక్షల ఆస్తి బకాయి ఉంది. దీంతో గత సోమవారం జీహెచ్ఎంసీ సర్కిల్-16 అధికారులు ఫంక్షన్ హాల్ కు తాళం వేసి సీజ్ చేశారు. దీనిపై ఆగ్రహించిన ఫంక్షన్ హాల్ యాజమాని హైమద్ జీహెచ్ఎంసీ అధికారులపై చిందులు వేశాడు. అంతేకాకుండా మంగళ వారం జీహెచ్ఎంసీ అధికారులు ఫంక్షన్ హాల్ వేసిన తాళాన్ని యజమాని దౌర్జన్యంగా పగుల కొట్టి తెరుచుకున్నాడు. సమాచారం అందుకున్న జీహెచ్ఎంసీ అధికారులు అతనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. యజమాని ఆస్తి పన్ను కోసం ఇచ్చిన చెక్కులు 15సార్లు బౌన్స్ అయ్యాయని తెలిపారు. జీహెచ్ఎంసీ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు. మేరకు అంబర్ పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సెంట్రింగ్ బాక్సు దొంగల అరెస్టు

### రెండు లక్షల సొత్తు స్వాధీనం




**మేడ్చల్, జూన్ 25(నిఘా న్యూస్):** సెంట్రింగ్ దొంగలను అరెస్టు చేసి రెండు లక్షల విలువ గల సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు మేడ్చల్ ఏసిపి శంకర్ రెడ్డి తెలిపారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన సెంట్రింగ్ బాక్సుల దొంగల వివరాలను వెల్లడించారు. తూర్పుగోదావరికి చెందిన మునుకోటి నరేష్ కొంపల్లి లో ఉంటూ సెంట్రింగ్ పని చేసుకుంటూ జీవన సాగిస్తున్నాడు. అయితే మద్యం సేవించడానికి, విలాసవంతమైన అవసరాల కోసం తోటి స్నేహితులు బనావత్ నరేష్, కూరాకుల లోవరాజు, మహమ్మద్ ఇస్మాయిల్ తో కలిసి వెంచర్ ల లో నూతన భవనాల వద్ద అర్ధరాత్రి సెంట్రింగ్ బాక్సులను ఎత్తుకెళ్లేవారు. ఇందులో భాగంగా మేడ్చల్ జిల్లాలోని 4 పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడ్చల్, పేట్ బషీర్బాగ్, షామీర్పేట్, జీనోమ్ వ్యాలీ 2 లో వీరు దొంగతనాలకు పాల్పడ్డారు. వీరిపై వచ్చిన ఫిర్యాదుల మేరకు సీసీ కెమెరాల ఆధారంగా నలుగురి అరెస్టు చేశామని ఏసిపి శంకర్ రెడ్డి తెలిపారు. వీరి వద్దనుండి 280 సెంట్రింగ్ బాక్సులు, 30 జాకీలు, రెండు టాటా ఏసీ ఆటోలను నాలుగు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఏసిపి తెలిపారు. వీటి విలువ రెండు లక్షల వరకు ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఘటనలో నలుగురు దొంగలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు ఏ సి పి. శంకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ సీఐ సత్యనారాయణ, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఎస్ సుధీర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ పీర్జాదిగూడ కోసం సహకరించండి

### పిఎంసి పరిధిలో కొనసాగుతున్న వంద రోజుల ప్రణాళిక




**మేడిపల్లి, జూన్ 25 (నిఘా న్యూస్):** ఒక మార్పు అభివృద్ధికి మలుపు అను నినాదంతో ప్రారంభమైన 100రోజుల ప్రణాళికలో భాగంగా 24వ రోజు విజయవంతంగా ముగిసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ త్రిలేశ్వరరావు అన్నారు. బుధవారం ఇంటింటికి చెత్త సేకరణ, చెత్తను వేరు చేయు విధానం, వీధి కుక్కల నియంత్రణ వంటి కార్యక్రమాలపై అవగాహన, గోడలపై అవగాహన కల్పించే చిత్రాలను గీయుట, నాలాల పూడికతీయుట, ట్రేడ్ లైసెన్స్ లేని షాపులను గుర్తించుట, భూవన్ సర్వే సూచిక బోర్డుల ఏర్పాటు చేయుట, ప్రజలలో అవగాహన కల్పించేందుకు మైక్ లో ప్రకటనలు చేయుట, ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేయుట వంటి అంశాలు ఉన్నట్లు ఈ సందర్భంగా తెలిపారు పాఠశాలలో స్వచ్ఛత పోటీలుగా విజేతలుగా నిలిచిన భాష్యం బ్లూమ్స్ పాఠశాల విద్యార్థులకు మేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవిందరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు, చరవాణి, సోషల్ మీడియాతో సమయం వృధా చేసుకోవద్దని కోరారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని, ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై స్వచ్ఛ పీర్జాదిగూడ కు కలసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శోభాశంకర్, డిప్యూటీ ఇఇ జి.సాయినాథ్ గౌడ్, మేనేజర్లు క్రాంతి కుమార్, కిషోర్ కుమార్, ఎస్ఐ ప్రవీణ్ కుమార్, ఇన్విరాన్మెంటల్ ఇంజనీర్ బాలమురళీకృష్ణ, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య అన్న ప్రసాద వితరణ ప్రారంభించిన ఎమ్మెల్యే



**అల్వాల్, జూన్ 25 (నిఘా న్యూస్):** మచ్చ బొల్లారం డివిజన్ లోని అల్వాల్ మండల ఆర్యవైశ్య సంఘం ఏర్పాటుచేసిన అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై అన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించారు. అన్నదానం మహాదానం ఆర్యవైశ్య సోదరులు ప్రతి అమావాస్యకు అన్నదానం కార్యక్రమం చేపట్టడం ఎంతో అభినందనీయమని అన్నారు. అదేవిధంగా తడక వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షుడు బలిజ రమేష్, ప్రధాన కార్యదర్శి బచు నగేష్, అల్వాల్ మండల అధ్యక్షుడు మంచాల రవీందర్ అల్వాల్ ఆర్యవైశ్య సభ్యులు గుండా జగ్గయ్య, ఉప్పల నరేందర్, సత్యం, తడక వెంకటేష్ శ్రీహరి, నాగేశ్వరరావు, సత్యనారాయణ, రూపేష్, మల్లేష్, లక్ష్మీనారాయణ, విశ్వనాథం, లక్ష్మణ్, రాజు, బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, లడ్డు నరేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, పవన్, ప్రశాంత్ రెడ్డి, హనుమాన్ చారీ, జావేద్, వెంకటేష్, ప్రశాంత్, రాజు సురేష్ చరణగిరి, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలల్లో జిల్లా స్థాయి ఎంపికలు



**శామీర్ పేట/కలెక్టరేట్ జూన్ 25 (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మండల స్థాయిలో ఎంపికైన బాల బాలికలకు జిల్లా స్థాయి ఎంపికల పోటీలు నిర్వహించారు. ఈ జిల్లా స్థాయిలో పాల్గొన్న 55 విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందిని జిల్లా యువజన క్రీడల అధికారి తెలిపారు. జిల్లా యువజన క్రీడల అధికారి తదితరులు పాల్గొన్నారు.

## అమీన్‌పూర్‌లో పారిశుద్ధ్యంపై అవగాహన



**అమీన్‌పూర్, జూన్ 25 (నిఘా న్యూస్):** అమీన్ పూర్ మునిసిపల్ కమిషనర్ మార్గనిర్దేశాల మేరకు, కమిషనర్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ అమలు చేస్తున్న 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, వార్డు నంబర్ 16లో రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో తడి పొడి చెత్త వేరు చేయడం ఇంటిలో కాంపోస్టింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తడి చెత్త (వెట్ వెస్ట్) పొడి చెత్త (డ్రై వెస్ట్) వేరు చేయాల్సిన అవసరం గురించి ప్రజలకు వివరించడమేకాక, ఇంటి వద్దనే సేంద్రియ తడి చెత్తను కంపోస్టింగ్ చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో చెత్త వేరు చేసే సరళమైన పద్ధతులు ఇంట్లో కంపోస్ట్ తయారీపై ప్రాక్టికల్ డెమోన్ నిర్వహించి, స్థానిక నివాసితులతో ప్రత్యక్షంగా చర్చించారు. ప్రజలు, కాలనీ సంఘాల సభ్యులు విద్యార్థులు కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం సిడిఎంఏ 100 రోజుల ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టబడుతున్న శుభ్రత, పర్యావరణ సంరక్షణ చర్యల్లో ఒక భాగంగా ఉంది.

## మేడ్చల్‌లో అక్రమ కట్టడాల కూల్చివేత



**మేడ్చల్, జూన్ 25(నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కిష్టాపూర్ 4వ వార్డులో రోడ్డుకి ఇరువైపులా అక్రమంగా ఏర్పాటు చేసుకున్న డబ్బాలను, అక్రమ కట్టడాలను మున్సిపాలిటీ అధికారులు తొలగించారు. టౌన్ ప్లానింగ్ అధికారి రాధాకృష్ణ ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో అక్రమ కట్టడాలను తొలగించారు. అక్రమ కట్టడాల తొలగింపు కార్యక్రమం మధ్యాహ్నం వరకు సాగింది. కిష్టాపూర్‌లో గత కొంతకాలంగా రోడ్డు ఇరువైపులా చిరు వ్యాపారులు అక్రమంగా డబ్బాలు, అక్రమ నిర్మాణాలు చేపట్టుకొని వ్యాపారాలు చేసుకుంటున్నారు. వీటిని తొలగించాలి అంటూ రెండు రోజుల ముందే మున్సిపల్ అధికారులు చిరు వ్యాపారులకు సమాచారం ఇచ్చి అక్రమ కట్టడాలను తొలగించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఉండేందుకు పోలీసులు భద్రతను ఏర్పాటు చేశారు. ఇందులో మేడ్చల్ సిఐ సత్యనారాయణ, ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్ మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



చాదర్ ఘాట్ విక్టోరియా ప్లే గ్రౌండ్ లో బుధవారం గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలోని కార్పొరేటర్ల స్పోర్ట్స్ మీట్ ను నిర్వహించారు. ఈ స్పోర్ట్స్ మీట్ లో బాగ్ అంబర్ పేట్ కార్పొరేటర్ పద్మ, నల్లకుంట కార్పొరేటర్ అమృత, కాచిగూడ కార్పొరేటర్ ఉమా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

- చాదర్‌ఘాట్, జూన్ 25(నిఘా న్యూస్):



జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కాలుకు గాయమై చికిత్స పొంది తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా వారిని పీర్జాదిగూడ మాజీ మేయర్ వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏదవల్లి రఘువర్ధన్ రెడ్డి, మల్లం వెంకటేష్ గౌడ్ తదితరులు పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

- పీర్జాదిగూడ, జూన్ 25 (నిఘా న్యూస్):

## ఆన్‌లైన్‌లో మట్కా, సట్టా నిర్వాహకుల అరెస్టు



**అంబర్‌పేట, జూన్ 25(నిఘా న్యూస్):** ఆన్ లైన్‌లో మట్కాసట్టా నిర్వహిస్తూ పలువురిని మోసగించిన ఆరుగురు వ్యక్తులను సెంట్రల్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. వడ్డేపల్లి నవీన్ (24), పుదరి సాయికిరణ్ (24), సోమ మహేందర్ (24), బింగి సాయికిరణ్ (23), సన సాయి ప్రీతం (25), బింగి అవినాష్(30) ఆసిఫాబాద్ కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ కు చెందినవారు. వీరంతా ఓ ముఠాగా ఏర్పడి అంబర్ పేట బతుకమ్మ కుంట ప్రాంతానికి మకాం మార్చారు. గత కొంతకాలంగా బతుకమ్మ కుంటలో ఉంటున్న ఈ ముఠా సభ్యులు సులువుగా డబ్బులు సంపాదించాలనే పథకంతో నకిలీ ఫేస్ బుక్ ఐడీలతో, వీడియోలు క్రియేట్ చేసి ఆన్ లైన్ మట్కా, సట్టా నిర్వహిస్తున్నారు.

ఈ విధంగా వీరు ఆన్ లైన్ మట్కా, సట్టా నిర్వహిస్తూ ఒక్కొక్కరి వద్ద రూ. 500 నుండి వెయ్యి రూపాయల వరకు వసూలు చేస్తూ నకిలీ రసీదులు ఇచ్చి మోసాలకు పాల్పడుతున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆరుగురు నిందితులను అరెస్టు చేసి, వారి నుండి 17 సెల్ ఫోన్లు, ఒక ల్యాబ్ టాప్, ప్రింటర్, కారును స్వాధీనం చేసుకున్నారు. తదుపరి దర్యాప్తు నిమిత్తం నిందితులను అంబర్ పేట పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన అంబర్ పేట క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### చెరువుల కబ్జాపై హైడ్రాకు వాట్సప్‌లో..

# ఫిర్యాదులు చేయండి




- హైదరాబాద్ నగరాన్ని వరదల ముంపు నుండి కాపాడాలి
- సమాచారాన్ని హైడ్రా వాట్సాప్ నంబరు 8712406899కు పంపాలని విజ్ఞప్తి

**కీసర, జూన్ 25 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో చెరువులు నాలాలు కబ్జాకు గురైతే హైడ్రాకు ఫోన్ నెం. 8712406899 కు సమాచారమివ్వండి నగర ప్రజలకు హైడ్రా విజ్ఞప్తి. నగరంలో గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణకు హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెంట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో మొదటి విడతగా నగరంలోని ఆరు చెరువుల పునరుద్ధరిస్తోంది, నగరానికి వరద ముప్పు తప్పించాలంటే గొలుసుకట్టు చెరువులు కీలక పాత్ర పోషిస్తాయని, వర్షం పడితే వరద నీరు రహదారులు, నివాస ప్రాంతాలను ముంచెత్తకుండా నేరుగా చెరువుల్లోకి చేరేలా హైడ్రా చర్యలు తీసుకుంటోంది. చెరువులు, నాలాలను పరిరక్షించడం ఎంతో అవసరమని అందరూ గ్రహించాలని హైడ్రా సూచిస్తోందని, చెరువులు, నాలాలు ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు తీసుకుంటోందని, ఈ ప్రక్రియలో నగర ప్రజల భాగస్వామ్యాన్ని హైడ్రా కోరుతోందని మీ పరిధిలో చెరువులు, నాలాలు కబ్జాకు గురవుతుంటే ఆ సమాచారాన్ని హైడ్రా వాట్సాప్ నంబరు 8712406899కు పంపాలని విజ్ఞప్తి చేస్తోంది. ఫొటోలతో పాటు ప్రాంతాలను తెలియజేసే లొకేషన్ను షేర్ చేయండి అంటున్న కమిషనర్ హైడ్రా పేరిట ఉండే ట్విట్టర్(ఎక్స్), ఇన్స్టాగ్రామ్, ఫేస్ బుక్లలో సమాచారం అందజేయాలని హైడ్రా కోరుతోంది. ఈ ఫోన్ నెంబర్ 7207923085 నేరుగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కి సమాచారం చేరవేయవచ్చని హైడ్రా ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేస్తోంది.

### పుస్తకాల వ్యాపారం చేస్తున్న

# పాఠశాలలపై చర్యలకు డిమాండ్

**అనుమతి లేని పాఠశాలలను మూసివేయాలి**

**కన్స్యూమర్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి పోచం సోమయ్య**



**మోత్కూరు, జూన్ 25 (నిఘా న్యూస్):** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల యజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారిని తెలంగాణ వినియోగదారుల సంఘాల రాష్ట్ర కార్యదర్శి పోచం సోమయ్య కోరారు. ఆయన బుధవారం మండల విద్యాశాఖాధికారి తీపి రెడ్డి గోపాల్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. మోత్కూరు మున్సిపల్ పరిధిలోని శ్రీ చైతన్య పాఠశాల యజమాన్యం ఎలాంటి ఫీజుల వివరాలు ప్రదర్శించకుండా ఒక్కొక్కరికి ఒక్కో విధంగా విద్యార్థుల నుండి అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. విద్యార్థుల పాఠ్య పుస్తకాలు ఎమ్మార్పీ రేటు కంటే ఎక్కువ మొత్తం డబ్బులు తీసుకొని, ఎలాంటి అనుమతి లేకుండా స్కూలు బయట అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అన్నారు. ఈ పాఠశాల పై జిల్లా విద్యాశాఖ అధికారులు అక్రమ వసూళ్ళపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని, ఈ పాఠశాల యజమాన్యం వసూళ్లు చేసే ఫీజుల వివరాలు, ఉపాధ్యాయుల విద్యార్హతలు తెలిపే నోటీసు బోర్డును ప్రదర్శించేటట్లు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. శ్రీ చైతన్య ప్రైమరీ పాఠశాలకు విద్యాశాఖ నుండి పూర్తిగా అనుమతి లేకున్నా పాఠశాలను నిర్వహిస్తుండడంతో జిల్లా విద్యా శాఖాధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. (ఈ కార్యక్రమంలో వెంకన్న, జంగా నరేష్, పురుగుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విస్తృతంగా ప్రచారం చేయాలి




**నెల వారి నేర సమీక్షలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**

**నారాయణపేట, జూన్ 25 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశంలో నిర్వహించి జిల్లా పరిధిలో నేరాల నియంత్రణపై దృష్టి సారించి, పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి సి.సి.టి.యన్.ఎస్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో డీఎస్పీలు ఎన్ లింగయ్య, మహేష్, సిఐలు శివశంకర్, రామ్లాల్, రాజేందర్ రెడ్డి, సైదులు, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, రాముడు రాజు, రాజా శేఖర్, రాము, భాగ్యలక్ష్మి రెడ్డి, నవీద్, రమేష్, నరేష్, సునీత పాల్గొన్నారు.

## ఉచితంగా కంది విత్తనాల పంపిణీ

**మండల వ్యవసాయ అధికారిణి అనిత**



**బషీరాబాద్, జూన్ 25 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల పరిధిలోని కాసింపూర్, నావంద్గి, నవలగా గ్రామాలలోని రైతు వేదికలలో నేడు ప్రభుత్వం సరఫరా చేసిన కంది విత్తనాలను రైతులకు పంపిణీ చేయడం జరుగు తుందని మండల వ్యవసాయ అధికారిణి అనిత వెల్లడించారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని నావంద్గి రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారిణి అనిత మాట్లాడుతూ రైతులకు కంది విత్తనాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు పట్టా పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలను తీసుకురావాలని కోరారు. అదేవిధంగా సంబంధిత రైతు వేదికల మండల వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలన్నారు. కంది పంట వేసే వారికే కంది విత్తనాలు అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు.


## గుప్తనిధుల కోసం వ్యవసాయ పొలంలో తవ్వకాలు



**పెబ్బేరు, జూన్ 25 (నిఘా న్యూస్):** గుప్త నిధుల కోసం వ్యవసాయ పొలంలో క్షుద్ర పూజలు చేసి పొలంలో తవ్వకాలు చేసిన ఈ సంఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని గుమ్మడం గ్రామంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ యుగంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామానికి చెందిన బొల్లి చంద్రశేఖర్ తన వ్యవసాయ పొలంలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేసి గొప్ప నిధుల కోసం తవ్వకాలు చేస్తున్నారని అదే గ్రామానికి చెందిన కొంతమంది చూసి అరవగా వారు అక్కడి నుండి పారిపోగా జెసిబి డ్రైవర్ గద్వాల జిల్లా ధరూరు మండలానికి చెందిన తిమ్మారెడ్డిని పట్టుకొని అడగగా జెసిబి డ్రైవర్ తెలిపిన వివరాలు చిన్న గుమ్మడం గ్రామానికి చెందిన శేఖర్ రెడ్డి పిలుపుమేరకు మరి కొంతమందిని కలిసి వ్యవసాయ పొలంలో ముగ్గు పోసి నిమ్మకాయలు టెంకాయలు పూలు కుంకుమ పసుపులతో పూజలు చేసి ఒక గుంతను జెసిపి ద్వారా గుప్త నిధుల కోసం తవ్వడం జరిగిందని జెసిబి డ్రైవర్ తెలిపారు. చిన్న గుమ్మడం గ్రామానికి చెందిన శేఖర్ రెడ్డి, మరి కొంతమంది పరారిలో ఉన్నారని ఎస్సై యుగంధర్ రెడ్డి తెలిపారు. బొల్లి చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**మండల తహసీల్దార్ షాహిదా బేగం**



**బషీరాబాద్, జూన్ 25 (నిఘా న్యూస్):** అర్హులైన మండల పరిధిలోని ప్రజలు మీ సేవలో నూతన రేషన్ కార్డుల కోసం ఇంకా దరఖాస్తులు చేసుకోవచ్చని మండల తహసీల్దార్ షాహిదా బేగం వెల్లడించారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ షాహిదా బేగం మాట్లాడుతూ నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తు ఫారాలను పరిశీలించి, ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని వెల్లడించారు. జిల్లా సివిల్ సప్లై అధికారులకు మొత్తం వివరాలను నివేదిక రూపంలో పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు నూతన రేషన్ కార్డుల కోసం సుమారు 600 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. త్వరలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అర్హులైన వారు నూతన రేషన్ కార్డులకు ఇంకా మీ సేవలో దరఖాస్తులు చేసుకోవచ్చని కోరారు.

# సంక్షేమ హాస్టళ్లను సద్వినియోగం చేసుకోవాలి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య
- పెండింగ్ మెస్ చార్జీలు, అద్దె భవనాల బిల్లులు రిలీజ్ చేయాలి
- టిఎస్ఎస్ఏ వ్యవస్థాపక అధ్యక్షులు కూరెళ్ళ మహేష్ కుమార్



**హైదరాబాద్, జూన్ 25 (నిఘా న్యూస్):** ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థుల కోసం సంక్షేమ హాస్టల్‌లు ఏర్పాటు చేసి విద్యనందిస్తుందని, ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వి నియోగం చేసుకొని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ళలో ఉంటూ పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆకాంక్షించారు. బుధవారం తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యానగర్ బిసి భవన్ లో టిఎస్ఎస్ఏ వ్యవస్థాపక అధ్యక్షులు కూరెళ్ళ మహేష్ కుమార్ అధ్యక్షతన రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న వసతులతో కూడిన పోస్టర్ ను ఆర్.కృష్ణయ్య ఆవిష్కరించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో దాదాపు 120 బీసీ కాలేజ్ హాస్టల్స్, 64 ఎస్సీ, 20 ఎస్టీ హాస్టల్స్ ఉన్నాయని తెలిపారు. చదువుకునే బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రభుత్వం హాస్టల్ సౌకర్యం ఉచితంగా ఏర్పాటు చేశారన్నారు. పోషక విలువలతో కూడిన సన్న బియ్యం రుచికరమైన ఆహారం అందిస్తుందని పేర్కొన్నారు. ప్రైవేట్ కాలేజీలు హాస్టల్స్ వైపు వెళ్లి డబ్బులు వృధా చేసుకుని ఆర్థిక ఇబ్బందులకు గురి కావద్దని, అన్ని సౌకర్యాలతో ప్రభుత్వ హాస్టల్స్ ఉన్నప్పుడు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. హాస్టల్స్ కోసం ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం కూరెళ్ళ మహేష్ కుమార్ విద్యార్థులకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా లగ్జరీగా చదువుకునే వెసులుబాటు రాష్ట్ర ప్రభుత్వ హాస్టల్ లలో ఉందన్నారు. కానీ పెరుగుతున్న విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మరిన్ని హాస్టల్స్ పెంచాలని కోరారు. ఉన్న హాస్టల్స్ కు ప్రభుత్వం అద్దె చెల్లించక పోవడంతో యజమానులు ఎప్పుడు తాళం వేస్తారో తెలియని పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న మెస్ చార్జీలు అద్దె భవనాల బిల్లులను రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ఏ రాష్ట్ర కో-ఆర్డినేటర్ నక్క రమేష్, సతీష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మస్క పవన్ కుమార్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లాపల్లి అంజి తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com